నవతెలంగాణ
మహబూబ్‌నగర్
శుక్రవారం | జూలై 19, 2024 | www.navatelangana.com
1

'సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి '

నవతెలంగాణ- మిడ్జిల్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన రైతు రుణమాఫీని కొంతమంది. సైబర్ నేరస్థులు ఎదో బ్యాంకు పేరిట వాట్స్‌యాప్ ప్రొఫైల్ బ్యాంకు పేరు, పిక్చర్ బ్యాంకు లోగో తో వాట్స్ యాప్ లో అపెక్స్ ఫైలు పంపిస్తున్నారని రైతులు ప్రజలు ఎవ్వరు కూడా ఆయాప్‌ను ఓకే చేయవద్దని ఏఎస్ఐ బాలకృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అపెక్స్ ఫైలు ఓపెన్ చేస్తే మన వాట్స్ యాప్ వాళ్ళ కంట్రోల్ కీ వెళ్లి పోతుందని, అంతే కాకుండా మన కాంటాక్ట్స్ లో వున్న ప్రతి ఒక్కరికీ మెసేజ్ వెళుతుందని ఆయన తెలిపారు. దీని ద్వారా సైబర్ నేరస్తులు మన గూగుల్‌పే, ఫోన్‌పే మరి యూపీఐ ద్వారా డబ్బులు దోసుకుంటున్నారని వివరించారు.ఎవరైనా ఏదయినా నేరానికి గురి అయితే వెంటనే ఎలాంటి ఆలస్యం చెయ్యకుండా 1930 కీ కాల్ చెయాలన్నారు. అదేవిధంగా www.cybercrime.gov.in లో రిపోర్ట్ చేయాలని కోరారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం...



నవతెలంగాణ - రాజాపూర్

రాజాపూర్ మండలంలో చోక్కంపేట్ గ్రామానికి చెందిన సాతం జంగయ్య(72) అనారోగ్యంతో మరణించారు. మృతికి బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి సంతాపం తెలిపారు. అనంతరం సాతం జంగయ్య(72) అంత్యక్రి యల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహా యన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మం చాల కృష్ణయ్య, మాజీ ఉప సర్పంచ్ బోయ నిలమ్మ, మాజీ వార్డు మెంబెర్ మంచాల జ్యోతి, అంజమ్మ,బాలకిష్టయ్య, సురేష్, నర్సింహులు, రఘు, సాయిరాం, బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు యువసేన సభ్యులు పాల్గొన్నారు.

బ్యాంకులు ఋణ మాఫీ డబ్బులు రైతులకు చెల్లించాలి

- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



నవ తెలంగాణ-మహబూబ్ నగర్

జిల్లాలోని బ్యాంకర్లు రుణమాఫీ డబ్బులు వెంటనే రైతులకు చెల్లించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గురువారం రైతు రుణ మాఫీ తొలి విడత లో భాగంగా జిల్లా వ్యాప్తంగా 39, 380 రైతుల ఖాతాల్లో రూ 211 కోట్లు జమ అవుతాయని తెలిపారు. ఈ పథకం ద్వారా 37,372 కుటుంబాలు ఋణ విముక్తులు అవుతారని ఆమె చెప్పారు.ఈ రైతులకు వెంటనే కొత్త రుణాలు ఇచ్చి వారి పెట్టుబడి కి సహాయం చేయాలని వారు బ్యాంక్ అధికారులను ఆదేశించారు. ఇట్టి రుణ మాఫీ డబ్బులు ఇతరుల ఖాతా లో జమ చేయ రాధని, రైతుల ఇతర ఖాతాలో జమ చేయ రాధని కలెక్టర్ ఆదేశిం చారు.రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న మరో ప్రతిష్టాత్మక కార్యక్రమం ఇందిరమ్మ మహిళా శక్తి కి చెందిన అన్ని పథకాలకు రుణాలు ఇవ్వాలని కలెక్టర్ బ్యాంక్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో నారాయణ పేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, మహబూబ్ నగర్ ,నారాయణ పేట జిల్లాల అదనపు కలెక్టర్లు శివేంద్ర ప్రతాప్, మయాంక్ మిట్టల్, శ్రీకల్వ భాస్కర్, విజయ్‌కుమార్, వ్యవసాయఅధికారి వెంకటేష్,డీఆర్‌డిఓ జోజప్ప, బ్యాంక్ అధికారులు నర్మద, రవి కిషోర్ రెడ్డి,మురళీకృష్ణ, ప్రసాద్,బ్యాంకులకంట్రోలర్లు,బ్యాంక్ మేనేజర్లు, తదితరులు పాల్గొన్నారు

'ప్రతి రైతు కుటుంబానికి రూ.2 లక్షల రుణమాఫీ '



నవతెలంగాణ-మహబూబ్‌నగర్

తెలంగాణలో వ్యవసాయం చేస్తున్న ప్రతి రైతు శాశ్వతంగా గుర్తు పెట్టుకునే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న రుణమాఫీ నిర్ణయం అని మహబూబ్ నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ అన్నారు. గురు వారం దివిటిపల్లి లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లైవ్ వీడియో కాన్ఫరెన్స్‌లో రైతు రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమంలో పాల్గొన్నారు. .కార్యక్రమంలోరెవెన్యూఅధికారులు, కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.

బాలానగర్ : రాష్ట్ర ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ గురువారం సాయంత్రం నాలుగు గంటలకు ఆయా మండలాలలో రైతు భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో రైతులకు నేరుగా రుణమాఫీ ప్రకటించడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. బాలానగర్ మండల కేంద్రంలో జాతీయ రహదారిపై మండల కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు స్వీట్లు పంచ్ పెట్టుకుని సంబరాలు నిర్వహించారు. ఈ సంబరాలలో మండల కాంగ్రెస్ నాయకులతోపాటు రైతులుప్రజా ప్రతినిధులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సంబురాలు నిర్వహించారు.

జడ్చర్ల:ఇచ్చిన మాట ప్రకారం రైతుల రుణమాఫీ చేసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, ఎమ్మెల్యే జనంపల్లీ అనిరుధ్ రెడ్డి చిత్రపటాలకు పాలబిషేకం చేశారు.లక్ష లోపు రుణాలు తీసుకున్న రైతులకు గురువారం మాఫీఅయ్యాయి. ఆగస్టు 15 వ తేదీ లోగా పూర్తిగా కుటుంబానికి 2లక్షల రూపాయల ఋణ మాఫీ చేస్తామన్నారు. త్వరలో ఇచ్చిన హామీలన్నీ కాంగ్రెస్ పార్టీ నెరవేరుస్తుందన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్‌పట్టణ అధ్యక్షుడు మీనజ్ , నాయకులు రైతులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులందజేత



నవతెలంగాణ- జడ్చర్ల

జడ్చర్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సూచనల మేరకు పట్టణంలోని లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మీనాజ్ అందజేశారు. మూడో వార్డు సాయినగర్ కాలనీ కి చెందిన ఎం కృష్ణయ్య కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొక్క రాఘవేందర్, జగదీశ్వర్ రెడ్డిలు ఉన్నారు.

మృత్యు కుహరాలు.. జాతీయ రహదారులు

- అంతరాష్ట్ర రహదారుల్లో ప్రమాదాలు
- కోదాడ నుంచి జడ్చర్ల హైదరాబాద్ నుంచి అలంపూర్ వరకు
- ఏటా వందల సంఖ్యలో గాలిలో కలుస్తున్న ప్రాణాలు
- ఏటా రోడ్డున పడుతున్న వందలాది కుటుంబాలు

జాతీయ రహదారులు మృత్యు కుహరాలను తలపిస్తున్నాయి. అంతరాష్ట్ర రహదారులు ప్రమాదాలతో రక్తసిక్తం అవుతున్నాయి. హైదరాబాద్ నుంచి జడ్చర్ల మీదగా కర్నూల్, కోదాడ నుంచి కల్వకుర్తి మీదగా జడ్చర్లతో పాటు మహబూబ్‌నగర్ నుంచి కర్నాటక వెళ్లే రహదారులలో నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుం టున్నాయి. ప్రతి యేటా ప్రమాదాల వల్ల వందల సంఖ్యలో మృతి చెందుతూ... వేలాది మంది క్షతగాత్రలు అవు తున్నారు. బాధిత కుటుంబాలు రోడ్డున పడుతున్నారు. జాతీయ రహదారుల నిర్మాణంలో కనీస ప్రమాణాలు పాటించక పోవడం వల్ల ప్రమాదాలు చోటు చేసుకుంటున్నారు టున్నాయనే విమర్శలు వస్తున్నాయి. . గతంలో నందిగామ మండలం బండకుంటతండ వాసులు జాతీయ రహదారి ప్రమాదంలో తండాకు చెందిన పురుషులు అంతా చనిపోయారు. చివరికి ఓ 80 ఏళ్ల వృద్దుడు ఒకరు మిగిలారు.ఆతర్వాత తండా సమీపంలో అంతర్గత రోడ్డును వేయడంతో ప్రమాదాలు ఆగిపోయాయి.



నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

జాతీయ రహదారిలో నిత్యం ప్రమాదాలు జరగడం సర్వ సాధారణంగా మారింది. హైదరాబాద్ నుంచి కర్నూల్ వరకు 217 కిలోమీటర్లు కోదాడ నుంచి జడ్చర్ల వరకు 200 కిలోమీటర్లు జాతీయ రహదారి విస్తరించి ఉంది. మహబూబ్‌నగర్ నుంచి కర్నాటక జాతీయ రహదారి 100 కిలోమీటర్లు ఉంటుంది. ఈ ప్రాంతాలలో ఏడాదిలో జరిగిన ప్రమాదాలలో సుమారు 750 మంది చనిపోయినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. ఇంకా రికార్డుల్లోకి రాని ప్రమాదాల సంఖ్య చూస్తే... అధికంగానే ఉంటుంది. వేలాది మంది క్షత గాత్రులు అయ్యారు. కుటుంభ పెద్ద చనిపోవడంతో అనేక మంది అనాధలుగా మిగులుతున్నారు. ప్రతి రోజు వేలాది వాహనాలు తిరిగే ఈ రహదారుల నిర్మాణాల పట్ల సర్వత్రా విమర్శలు వస్తు న్నాయి. అతివేగంతో వచ్చే వాహనాలను నియంత్రణ చేసే పరిస్థితి కనపడుటలేదు.వాహనాలతో పాటు పాదా చారులు సైతం చనిపోతున్నారు. జాతీయ రహదారి మీద సరైన బద్రత చర్యలు తీసుకోవడం లేదు. బారికేడ్లు లేక పోవడంతో రోడ్డును దాటుతున్న వారు ప్రమాదానికి గురౌ తున్నారు. ముఖ్యంగా రోడ్డు సమీపాన హోటళ్ల దగ్గర వాహ నాలు ఆపి తిరిగి రోడ్డు దాటుతుండగా ప్రమాదాలు జరుగుతున్నాయి. గ్రామాలు, ప్రజా సమూహం ఉండే ప్రాంతాలలో డివైడర్లు ఏర్పాటు చేయాల్సింది. ముఖ్యంగా విద్యుత్ దీపాలు, రేడియంతో ప్రమాధ సంకేతాలు తెలియ చేయాల్సి ఉంది.మితిమీరిన వేగం, నిద్రమత్తులోనూ... వాహ నాలు నడపడం ప్రమాధాలకు కారణం అవుతు న్నాయి. సెంటర్ లైటింగ్ లేకపోవడం వల్ల ప్రమాధాలు జరుగుతున్నాయి. మూల మలుపులను తెలియ చేసే రేడియం స్టిక్కర్లను ఏర్పాటు చేయాల్సి ఉంది. తరుచుగా ప్రమాధాలు జరిగే ప్రధేశాలను గుర్తించి అక్కడక్కడ సూచిక, హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాల్సింది.



ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి శాశ్వత నివారన చర్యలు తీసుకోవాల్సి ఉంది.ముఖ్యంగా హైదరాబాద్ నుండి వచ్చే వాహనాలు ముందు జాగ్రతలు తీసుకోవాలి. షంషాబాద్ ,కోత్తూరు ఎక్స్ రోడ్డు, తిమ్మాపూర్ ఎక్స్‌రోడ్డు, ఆశియాన దాబా, షాద్‌నగర్, రాయకల్ గేట్, బాలనగర్, రాజాపూర్, ముదిరెడ్డిపల్లి, గొల్లపల్లి, కావేరమ్మపేట, జడ్చర్ల, బూరెడ్డిపల్లి, మల్లెబోయినపల్లి, దివిటీపల్లి, జానంపేట, వేముల, కందూరు, అడ్డకుల, వెల్టూరు, మోజర్ల, కనిమెట్ట, పాలెం, రాణిపేట కోత్తకోట పెబ్బేరు, బీచుపల్లి, ఎర్రవల్లి, అలంపూర్, అలంపూర్ ప్రాంతాలలో అధికంగా రోడ్డు ప్రమా దాలు జరుగుతుంటాయి. ఈ ప్రాంతాలను ప్రమాధ ప్రాంతాలుగా గుర్తించి సూచిక బోర్డులు ఏర్పాటు చేయాల్సి ఉంది.ఇక మహబూబ్‌నగర్ నుంచి కర్నాటక వెళ్లే రహ దారిపై రాజీవ్‌గృహకల్ప, దేవరకద్ర, మైసమ్మ, అల్‌మదీన కళాశాల,ధర్మాపూర్, చౌదరిపల్లి, జేపీ ఎన్‌ఎసిఇ, బోయినపల్లి,మన్ననూర్, కోత్తపల్లి, గంగాపూర్ ప్రాంతాలలో అధికంగా ప్రమాధాలు జరుగుతున్నాయి.

జాతీయ రహదారుల నిర్మాణంలోనే లోపాలు

జాతీయ రహదారుల నిర్మాణంలో లోపాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా గ్రామాలు, తండాలు, పట్టణ ప్రదేశాలలో జాతీయ రహదారికి డివైడర్ ఏర్పాటు చేయాలి. పాదాచారులు వెల్లడానికి పైన బ్రీడ్జీలు లేక కింద రోడ్డు ఏర్పాటు చేయాల్సింది. ముఖ్యంగా మూల మలుపుతో కూడిన రహదారి వల్ల అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. జాతీయ రహదారులను పరిశీలించి వెంటనే బద్రతా చర్యలు తీసుకోవాలని పలు పార్టీలు ప్రజాసంఘాల వారు కోరారు.

అర్హులైన రైతులందరికీ రుణమాఫీ : కలెక్టర్



నవతెలంగాణ- మిడ్జిల్

అర్హులైన రైతులందరికీ రైతు రుణమాఫీ వర్తిస్తుందని మొదటి విడత లక్ష లోపు ఉన్న బ్యాంకు రుణాలని మాపి వర్తిస్తుందని జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయ అన్నారు. గురువారం మండల కేంద్రంలో రైతు వేదికలో రైతులతో, మండల అధికారులు, ప్రజాప్రతినిధులుతో కలిసి ముఖ్యమంత్రి సందేశాన్ని వీక్షించారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ, రైతులు ఎవరు కూడా ఇబ్బందులు పడవద్దని రైతులందరికీ ప్రభుత్వం రైతు రుణమాఫీ చేస్తుందని రైతులకు సూచించారు ఎవరికన్నా రుణమాఫీ జరగకుంటే రైతులు మండల వ్యవసాయ అధికారులను సంప్రదించాలని తెలిపారు. మండల కేంద్రంతో పాటు రైతు వేదికలలో వ్యవసాయ అధికారులు ఉంటారని ఏ సమస్య ఉన్న అధికారుల దృష్టికి తీసుకెళ్తే రుణమాఫీ వర్తించే విధంగా చేస్తారని తెలిపారు. రెండో విడత 150000 మూడో విడత రెండు లక్షల రూపాయలు రుణమాఫీ వర్తిస్తుందని తెలిపారు. రైతులు రెండు లక్షల పైన ఉంటే మిగతా డబ్బులు బ్యాంకులో చెల్లించాలని తెలిపారు. అనంతరం మండలానికి తొలిసారి వచ్చిన జిల్లా కలెక్టర్కు హలో పూలమాలతో ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వెంకటేష్, వ్యవసాయ జిల్లా అధికారి ఆంజనేయులు, తాసిల్దార్ రాజు నాయక్, వ్యవసాయ మండల అధికా సిద్దార్థ, ఎంపీడీవో గీతాంజలి, మండల ఎంపీఓ అనురాధ, కాంగ్రెస్ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు మమ్మద్ గౌస్, నరసింహ,మండల శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్ల: రైతు వేదికలో రైతురుణ మాఫి ప్రారంభోత్సవ కార్యక్రమం గౌరవ ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో ముఖాముఖి గా మాట్లాడుతూ ప్రారంభించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబ్‌నగర్ జెడ్పీసీఇఓ.రాఘవేంద్రరావ హజరైయ్యారు. జడ్చర్ల మండల వ్యవసాయ అధికారి గోపీనాథ్ , జడ్చర్ల క్లస్టర్ ఏఈఓ నర్సింలు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. జడ్చర్ల మండలం లోని, కౌన్సిలర్ చైతన్య చౌహాన్ , మల్లె బోయినపల్లి పీఏసీఎస్ చైర్మన్ పడాల మల్లేష్, పీఏసీఎస్ బాదేపల్లి వైస్ చైర్మన్ సుధాకర్ రెడ్డి బాదిమి శివకుమార్, జనార్దన్ రెడ్డి ,బుక్క వెంకటేశం, గాంగ్య నాయక్, రాంప్రసాద్, మాజీ సర్పంచులు, వార్డు మెంబర్లు, వివిధ బ్యాంక్ మేనేజర్లు , రైతులు పాల్గొన్నారు.

బీసీ కళాశాల హాస్టల్‌ను ఏర్పాటు చేయాలి :ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ- మహబూబ్ నగర్

జిల్లా కేంద్రంలో బీసీ కళాశాల హాస్టల్‌ను ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ డిమాండ్ చేశారు.గురువారం ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం ఇచ్చారు.సందర్భంగా వారు మాట్లాడుతూ మహబూబ్ నగర్ పట్టణ కేంద్రంలో బీసీ కళాశాల గర్ల్స్ హాస్టల్ ఒకటే ఉన్నందువలన విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. చాలామంది విద్యార్థులు మహబూబ్‌నగర్ పట్టణ కేంద్రంలో చదువు కోవడానికి అడ్మిషన్ పొంది హాస్టల్ సదుపాయం లేక తీసుకుని వెళుతున్నారని తెలిపారు. ఉమ్మడి జిల్లా మొత్తం మహబూబ్‌నగర్‌లో చదవడానికి ఇంట్రెస్ట్ చూపిస్తున్నారని తెలిపారు. జిల్లా కేంద్రంలో ఉన్న హాస్టల్స్ కనీసమైన సౌకర్యలు లేక విద్యార్థులు తీవ్రఇబ్బంది పడుతున్నారని తెలిపారు.పాతడీఈఓఆఫీస్ కళాశాల గర్ల్స్ హాస్టల్‌కి ఇవ్వాలని వారు తెలిపారు. డిగ్రీ కళాశాల అడ్మిషన్ దోస్తు అలాట్మెంట్లో ఉమ్మడి జిల్లాలో చాలామంది విద్యార్థులు మహబూబ్ నగర్ వస్తున్నారని తెలిపారు. తక్షణమే ఎమ్మెల్యే స్పందించి పాత డీఈఓ కార్యాలయం హాస్టల్స్‌కి ఇవ్వాలని వారు తెలిపారు.కార్యక్రమంలోఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు భరత్ నాయకులు మణికంఠ,సాయి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండలం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పుల్లమ్మ రాజు శ్రీనివాసరావు మాతృమూర్తి పద్మావతి మృతి చెందారు.గురువారం జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే చెర్లకుల లక్ష్మారెడ్డి పద్మావతి కుటుంబాన్ని పరామర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులు పరామ ర్శించారు.ఆయనవెంట డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, వాల్లే నాయక్, లక్ష్మణ్ నాయక్, వెంకటచారి, చెన్నారెడ్డి, గోపాల్‌రెడ్డి,వివిధ గ్రామాలకు చెందిన మాజీ. ఎంపీటీసీలు మాజీ సర్పం చులు బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

- ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.18 వేలు అమలు చెయాలి
- కలెక్టర్ ఏవో,ఎమ్మెల్యే ,డిఎంఅండ్‌హెచ్‌ఓ కు, వినతి



నవతెలంగాణ -మహబూబ్‌నగర్

ఆశా వర్కర్లకు కనీసం 18 వేల వేతనం ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి డిమాండ్ చేశారు.గురువారం తెలంగాణ కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ యూనియన్ (ఆశా యూనియన్) సీఐటీయూ మహబూబ్ నగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించి,స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డికి డిఎం హెచ్వో డాక్టర్ కృష్ణకి, కలెక్టర్ ఏవో శంకర్ కి వేర్వేరు గా వినతి పత్రాలు ఇచ్చారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, ఉపాధ్యక్షులు వర్ధగాలన్న ,ఆశా యూని యన్ జిల్లా కార్యదర్శి సాధన, ఉపాధ్యక్షురాలు యాదమ్మ ,పద్మ కలిసి 2023లో సమ్మె సంద ర్భంగా హామీలు అమలు చేయాలన్నారు. కార్యక్ర మంలో ఆశవర్కర్లు పాల్గొన్నారు.

జడ్చర్ల :ఆశవర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దీప్లానాయక్ ,జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య అన్నారు. ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక జడ్చర్ల ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నందు ఎమ్మెల్యే పిఏ రామకృష్ణ ,జడ్చర్ల మెడికల్ ఆఫీసర్‌కి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్ర మంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దీప్లా నాయక్ ,జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య, ఆశ వర్కర్స్ సరోజ,నజీమా,షబానా, సుగుణ, జయ లక్ష్మి, శారద,మంజుల,విజయ,భాగ్యలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.



ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్‌దే : ఎమ్మెల్యే



నవతెలంగాణ -హన్వాడ

తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో ఒకేసారి రైతులకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదే నని ఎమ్మెల్యే యేన్నం శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని టంకర గ్రామంలో హైదరాబాద్ నుంచి ప్రసారమైన రైతు రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు వ్యవసాయ శాఖ అధికారులు కార్యకర్తలు కలిసి టీవీలో వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు గ్యారంటీలతోపాటు అతి కష్టమైన ముఖ్యమైన రైతు రుణమాఫీ గ్యారంటీని అమలు చేయడం జరిగిందన్నారు..పభుత్వం ఒక్కొక్క హామీని అమలు చేసుకుంటూ పోతుం దన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవ త్సరాల కాలంలో ఏడు లక్షల కోట్ల రూపాయలు అప్పు చేసి ప్రతి నెల 7వేల కోట్ల రూపా యల వడ్డీ కట్టేటట్లు చేసిందన్నారు. ఏక కాలంలో 2 లక్షల రూపాయల రుణ మాఫీని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటిం చిందన్నారు. మొదటి విడుతను గురువారం అమలు చేసిం దన్నారు. అలాగే ఆడపిల్లలకు ఉచిత బస్సు ప్రయాణం 2 యూనిట్ల విద్యుత్తు 500 రూపా యలకే గ్యాస్ సిలిండర్ రాములు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్ర మంలో అడిషనల్ కలెక్టర్ మోహన్ రావు ,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, ఎంపీ వెంకటేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుమహేందర్ డీసీసీ ప్రధాన కార్యదర్శి బిక్కరి అనిత,మధుసూదన్ రెడ్డి ,మారేపల్లి సురేందర్ రెడ్డి ,సుధాకర్ రెడ్డి ,నవనీత నర్సింలు,మహబూబ్‌నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్ ,వేముల కృష్ణయ్య ,యాదిరెడ్డి రఘుపతి రెడ్డి ,అధికారులు వ్యవసాయ అధికారి కిరణ్ కుమార్ రైతులు నాయకులు పాల్గొన్నారు

మిడ్జిల్ : కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే అమలు చేసి తీరుతుందని ప్రజా ప్రభుత్వమంటే ఆమేలను అమలు చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని రైతుల బాధ తెలిసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల కోసం రెండు లక్షల రూపాయలు ఒకే దాబాలో మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి, అన్నారు. గురువారం మండల కేంద్రంలో జడ్చర్ల కల్వకుర్తి ప్రధాన రహదారిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి స్థానిక ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాలా భిషేకం చేశారు.కార్యక్రమంలో నాయకులు మహమ్మద్ గౌస్, సాయిలు మల్లికార్జున రెడ్డి, వెంకటయ్య,బాల్‌రెడ్డి ,విజయ్ కుమార్, జంగయ్య ,వెంకటయ్య, వెంకట శివప్రసాద్, కంచనపల్లీ నరసింహ, బంగారు, కృష్ణ యాదవ్, శ్రీశైలం,కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మండల అధ్యక్షులు పస్పుల శివ, రైతులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఉపాధి మార్గాలకు ఊతం...అప్రెంటిస్ మేళా

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

విద్యార్థులు ఉన్నత లక్ష్యం నిర్ణయిం చుకోవాలని, ఉపాధి మార్గాలకు అప్రెంటిస్ మూలాలు దోహద పడుతాయని మహ బూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాల లోని జరిగిన అప్రెం టీస్ మేళా 2024 కార్యక్ర మంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఎంపికైన పలు ఉద్యోగార్థులకు ఆయన ఎంపిక పత్రాలు అందించారు.అనంతరం ఆయన మాట్లా డుతూ, గత పది సంవత్సరాల కాలంలో విద్య , వైద్యం రెండు కూడా మరుగున పడ్డా యని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల ప్రతిభకు సరితూగే ఉద్యోగాలు ప్రైవేటు రంగంలో కూడా ఎన్నో అవకాశాలు ఉన్నా యన్నారు. వాటిని అందిపుచ్చుకుని వాటిలో మంచి విజయాలు సాధించాలని ఆయన కోరారు. స్కిల్ డెవలప్మెంట్ కోర్సు లకు రోజురోజుకూ ఆదరణ పెరుగు తోంద న్నారు. ఈ ఉద్యోగ మేళా2024 నిర్వహి స్తున్న నిర్వాహకులను, కంపెనీ ప్రతి నిధులను ఆయన అభినం దించారు. కార్యక్రమంలో ఇంటర్ విద్యా ధికారి శ్రీధర్ సుమన్ మహబూ బ్‌నగర్ డీఐఈఓ శ్రీధర్ సుమన్, వనపర్తి డీఐఈఓ రాధారాణి, నారాయణపేట డీఐఈఓ సుదర్శన్, గద్వాల్ నోడల్ ఆఫీసర్ రమేష్, ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్, ఒకేషనల్ జూనియర్ కాలేజి లెక్చరర్ నండూరి శ్రీనివాస్, బాలుర జూని యర్ కళాశాల ప్రిన్సిపాల్ భగవంతాచారి, లెక్చరర్ నర్సింహ్మారెడ్డి వివిధ కంపెనీల ప్రతినిధులు, ఉద్యోగాస్తులు, కార్యాలయసిబ్బంది,సాధిక్, అలీ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్.నారాయణమూర్తిని పరామర్శించిన మాజీ మంత్రి



నవతెలంగాణ- వనపర్తి

గుండె సంబంధ వ్యాధితో బాధపడుతూ మూడు రోజులుగా నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సినీ నటుడు ఆర్.నారాయణ మూర్తిని గురువారం మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజం పట్ల సేవాదృక్పతం కలిగి పేదప్రజల హక్కుల కోసం ప్రజలను చైతన్యపరిచే ఎన్నో చిత్రాలు నిర్మించి సమాజానికి సందేశం ఇచ్చిన నారాయణ మూర్తి త్వరగా కోలుకొని ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నారాయణమూర్తి నిరంజన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తాను పూర్తిగా కోలుకొని ఆరోగ్యంగా ఉన్నానని తన ఆరోగ్యంపై వదంతులను నమ్మవద్దన్నారు.

రైతుల పక్షపాతి సీఎం రేవంత్ రెడ్డి

- టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు ఖాదర్ పాషా

నవతెలంగాణ-వనపర్తి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క రైతుల పక్షపాతి అని , తెలంగాణ జన సమితి పార్టీ(టీజేఎస్) జిల్లా అధ్యక్షుడు ఎం.ఏ ఖాదర్‌పాషా గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న రుణమాఫీ నిర్ణయం చరిత్రలో నిలిచి పోతుందని పేర్కొన్నారు రుణమాఫీ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి సాధ్యం కాదని చెప్పిన మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు, బీఆర్ఎస్ నేతల మాటలు మోసపూరితమని తెలంగాణ రైతాంగానికి అర్థమయ్యిందన్నారు. రైతుల పక్షపాతిగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ప్రజలు భవిషత్‌లో కుడా అండగా ఉంటారని అభిప్రాయం వెలిబుచ్చారు. కాంగ్రెస్ పార్టీ రూ.2లక్షల ఏకకాలంలో రైతు రుణమాఫీ చేసి నేరుగా రైతుల ఖాతాలో జమ చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం హర్షణీయమని, సీఎం, రాష్ట్రమంత్రివర్గానికి టీజేఎస్ తరపున శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు.

రైతు రుణమాఫీకి 2023 డిసెంబర్ 9 కటాఫ్

- ఇన్‌చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్
- విధివిధానాలపై అధికారులతో సమీక్ష



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

నవతెలంగాణ-వనపర్తి రూరల్

2023 డిసెంబర్ 9వ తేదీ లోపు పంట రుణాలు తీసుకున్న వారు మాత్రమే రుణమాఫీకి అర్హులని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తెలిపారు. రుణమాఫీ పథకం అమలుకు సంబంధించిన విధివిధానాలపై గురువారం ఆయన ఐడిఓసి మీటింగ్ హాల్‌లో వ్యవసాయశాఖ, బ్యాంకు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ పథకం స్వల్పకాలిక పంట రుణాలకు వర్తిస్తుందని తెలిపారు. ఈ పథకం కింద ప్రతి రైతు కుటుంబం 2 లక్షల రూపాయల వరకు పంట రుణ మాఫీకి అర్హులని, 9.12.2023 తేదీ నాటికి బకాయి ఉన్న అసలు వర్తింపయ్యే వడ్డీ మొత్తం పథకానికి అర్హత కలిగి ఉంటుందని తెలిపారు. ఈ పథకం గురించి రైతుల సందేహాలకు ఇబ్బందులను పరిష్కరించడానికి జిల్లా వ్యవసాయ శాఖ ద్వారా ఒక పరిష్కార విభాగాన్ని ఏర్పాటు చేయాలన్నారు. గ్రామస్థాయిలో సందేహాలకు వ్యవసాయక విస్తరణ అధికారిని, మండల స్థాయిలో మండల వ్యవసాయ అధికారిని సంప్రదించాలని సూచించారు. .

సంఘాలకు మరిన్ని రుణాలు అందించాలి

వనపర్తి : మహిళా సంఘాలకు మరిన్ని రుణాలు ఇవ్వాలని ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ బ్యాంకర్లకు సూచించారు. గురువారం కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లాలోని ఎస్‌హెచ్‌జి బ్యాంక్ లింకేజిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 2023-24 సంవత్సరానికి 4,282 సంఘాలకు రూ.267.99 కోట్లు వడ్డీ లేని ఋణాలు ఇచ్చినందులకు కలెక్టర్ బ్యాంక్ అధికారులను అభినందించారు. అలాగే 2024-25 సంవత్సరానికి ప్రభుత్వం 5,875 సంఘాలకు రూ.320.41 కోట్లు లక్ష్యంగా ఇచ్చారని అందుకు గానూ ఇప్పటి వరకు 431 సంఘాలకు రూ.39.66 కోట్లు మంజూరు చేశారన్నారు. రాబోయే రోజుల్లో మహిళా సంఘాలకు విరివిగా వ్యవసాయ అనుబంధ, ఎంటర్ ప్రైజెస్‌కి ఎస్‌హెచ్ జి రుణాలు ఇవ్వాలని సూచించారు. బ్యాంక్ అధికారులతో మహిళా సంఘాల సమస్యల గురించి అడిగి తెలుసుకొన్నారు. ఎన్‌పిఏను తగ్గించాలని, డీఆర్‌డీఏ అధికారులకు సూచించినారు. సమావేశంలో డీఆర్‌డీవో ఉమదేవి, అడిషనల్ డీఆర్‌డీవో భీమయ్య, ఎల్‌డీఎం కౌశల్ కిషోర్ పాండే, అడిషనల్ ఎల్‌డీఎం సాయి కుమార్, డీఎంలు భాష్య నాయక్, రాములు బ్రాంచ్ మేనేజర్లు పాల్గొన్నారు.

పోటీ పరీక్షల్లో ప్రతిభ చాటాలి

- అదనపు కలెక్టర్ నగేష్

నవతెలంగాణ -వనపర్తి



పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబర్చి వనపర్తి జిల్లాను అగ్రభాగాన నిలపాలని అదనపు కలెక్టర్ ఎం.నగేష్ అన్నారు. మిరాశిపల్లె సాయమ్మ తృతీయ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం సాబు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రూప్ 2,3 పరీక్షలకు సిద్ధమవుతున్న 2వేల మంది అభ్యర్థులకు స్టడీ మెటీ రియల్ ఉచితంగా అందజేశారు. పట్టణంలోని వాగ్దేవి జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ట్రస్ట్ చైర్ పర్సన్ పద్మ రాణి, డైరెక్టర్ జి.శ్రీనివాస్‌తో కలిసి స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సరస్వతి నిలయంగా బాసిల్లుతున్న వనపర్తి జిల్లాను పోటీ పరీక్షలలో కూడా అగ్ర భాగాన నిలపాలన్నారు. కష్టపడి చదవాలని అందుకు ఈ మెటీరియల్ ఎంతగానో ఉపకరిస్తుందన్నారు. ట్రస్ట్ డైరెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో పలు పోటీ పరీక్షలకు తాము పుస్తకాలు అందించామని, గ్రూప్ 2,3 అభ్యర్థులకు విజేత కాంపిటీషన్స్, ఇతర పబ్లికేషన్ల సహకారంతో ఈ మెటీరియల్ సిద్ధం చేసి అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సాయమ్మ బుచ్చన్న కుమారులు రాములు యాదవ్, లక్ష్మణ్‌యాదవ్, శ్రీనివాసులు, సతీష్ యాదవ్, విజయ్ కుమార్, కుమార్తెలు జానకమ్మ, వాగ్దేవి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజయ కుమార్, కరస్పాండెంట్ స్వప్న, కళాశాల చైర్మన్ పద్మ, లక్ష్మి, కోడళ్ల సంయుక్త, భాగ్యమ్మ, రాణి,రాధ,సృజన వెంకటేష్, మన్యం, సత్వష్ట, ప్రహంజ్, సాయి శ్రేష్ఠ, కుల సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి : డీఎస్పీ

నవతెలంగాణ- వనపర్తి రూరల్

సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైమ్ డీఎస్పీ రత్నం ప్రజలకు సూచించారు. గురువారం గోపాల్ పేట్ మండలం ఏదుల గ్రామంలోని రైతు వేదిక భవనంలో సైబర్ మోసలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీ నేపథ్యంలో కొందరు సైబర్ నేరగాళ్లు ఏదో బ్యాంక్ పేరిట వాట్సాప్ ప్రొఫైల్, పిక్చర్ బ్యాంకు లోగోతో వాట్సాప్‌లో ఏపీకే ఫైల్స్ పంపిస్తున్నారని దానిని యాక్సెప్ట్ చేస్తే అది వాళ్ళ కంట్రోల్‌లోకి వెళ్లిపోతుందని, దాంతో పాటు మన కాంట్రాక్ట్‌లో ఉన్న సమాచారమంతా వారికి చేరుతుందన్నారు. సైబర్ నేరగాళ్లు మన గూగుల్‌పే, ఫోన్‌పే, యూపీఐ ద్వారా డబ్బులు దోచేస్తున్నారన్నారు. కావున ఏపీకే ఫైల్స్ వస్తే ఎట్టి పరిస్థితిలో కూడా ఓపెన్ చేయకూడదని, మీ వాట్సాప్ పనిచేయకుంటే వెంటనే రి ఇన్‌స్టాల్ చేసి రిపోర్ట్ ఆప్షన్లో రిపోర్ట్ చేయాలని ఎవరైనా ఏదైనా నేరానికి గురైతే ఆలస్యం చేయకుండా వెంటనే 1930కు కాల్ చేయాలని లేదా %www.cybercrime.gov.in% వెబ్ సైట్‌లో రిపోర్ట్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై హరిప్రసాద్, సైబర్ క్రైం కానిస్టేబుల్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ ఏర్పాటు చేసి బడ్జెట్ కేటాయించాలి

నవతెలంగాణ- మదనాపురం

ముదిరాజ్‌లకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలంటూ గురువారం ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు ఆంజనేయులు, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ శ్రీనివాసులు తహసీల్దార్ అబ్రహాం లింకన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజ్‌ను కులాన్ని బీసీడీ నుంచి బీజీ ఏ గ్రూపుకు మార్చాలని, ముదిరాజ్‌లకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి వచ్చే బడ్జెట్లో రూ.1000 కోట్ల నిధులు కేటాయించాలన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో ముదిరాజ్ సంఘం నాయకులు వెంకటస్వామి, అజ్జకొల్లు మాజీ సర్పంచ్ బ్రహ్మమ్మ సత్యం, చింతకాయల శ్రీను,శ్రీనివాసులు,రంగన్న, దొరబాబు, రాములు, శివరాములు, వెంకటేష్, గాండ్ల రాము, ధారమోని శాంతన్న, నరేందర్, చుక్క శ్రీను, మొగిలి, బంగ్ల కృష్ణ, డబ్బ కృష్ణ, గిరిబాబు, అంజి, వెంకటేష్, ఏ.రాములు, వెంకటేష్, గుగిల్ల రాములు తాతయ్య, విష్ణు, దాసరి రమేష్, రంగం కురుమూర్తి తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట ఆశల ధర్నా

- ఆశ కార్యకర్తల పారితోషకం పెంచాలి
- : సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బిలి నిక్సన్

నవతెలంగాణ- వనపర్తి రూరల్

పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆశ కార్యకర్తలకు పారితోషకం పెంచాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బిలి నిక్సన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ సమస్యలను పరిష్కరించాలంటూ గురువారం ఆశ కార్యకర్తలు సీఐటీయూ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదట ధర్నా నిర్వహించారు. ముందుగా పాలిటెక్నిక్ కళాశాల గ్రౌండ్ నుంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు సీఐటీయూ నాయకులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు. అనంతరం క్యాంప్ ఆఫీస్ ఇన్‌చార్జి బుచ్చన్న, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్‌లకు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బిలి నిక్సన్, జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ఎన్.రమేష్ మాట్లాడుతూ పెరుగుతున్న ధరల అనుగుణంగా ఆశలకు ఇచ్చే పారితోషకాలు పెంచాలని, వారికి ఎగ్జామ్స్ పెట్టే నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ప్రతినెల 2వ తేదీన పారితోషకం చెల్లించాలని, రూ.50 లక్షల ఇన్సూరెన్స్ వర్తింప చేయాలని , రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.5 లక్షలు చెల్లించాలని, ప్రతి సంవత్సరం 20 రోజుల వేతనాలతో కూడిన మెడికల్ సెలవులు కల్పించాలని, 2021 జులై నుంచి డిసెంబర్ 6 వరకు ఆరు నెలల పీఆర్సీ ఏరియార్స్‌ను వెంటనే చెల్లించాలని, ఆశలతో స్కూటమి డబ్బాలు మోయించరాదని నిర్దిష్టమైన సర్క్యులర్ జారీ చేయాలని, ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బుచ్చమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి సునీత, జిల్లా ఉపాధ్యక్షురాలు జే.భాగ్య, గిరిజ, దేవమ్మ, అనసూయ, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నందిమల్ల రాములు, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న ఆశ కార్యకర్తలు



ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న సీఐటీయూ నాయకులు, ఆశ కార్యకర్తలు

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి
- రైతు రుణమాఫీ అమలుపై సంబురాలు
- సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ- వనపర్తి రూరల్

ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేసి కాంగ్రెస్‌ప్రభుత్వం మాట నిలబెట్టుకుందని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి అన్నారు. గురువారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతు రుణమాఫీని ప్రారంభించడంపై హర్షం వ్యక్తం చేస్తూ వనపర్తి జిల్లా కేంద్రంలో రైతులతో కలిసి సంబురాలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులకు రెండు లక్షల రుణమాఫీకి సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. దీంతో 40 లక్షల మంది రైతులు రుణ విముక్తులు అవుతున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఖాళీ ఖజానా అప్పగించినా ఇచ్చిన మాటకు కట్టుబడి 31 వేల కోట్ల రుణమాఫీ చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సంకల్పిం చిందన్నారు. కేసీఆర్ ప్రభుత్వం లక్ష రూపాయలను నాలుగు విడుతలగా మాఫీ చేశారని అవి కూడా వడ్డీకే సరిపోయాయని అన్నారు. సోనియా గాంధీ ,రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి మాట ఇస్తే తప్పరని నిరూపించి చూపారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కదిరి రాములు, మాజీ సర్పంచ్ వెంకటయ్య రాగివేణు, తదితరులు పాల్గొన్నారు.



సాహసోపేత నిర్ణయం: ఎమ్మెల్యే వాకిటి

అమరచింత: రైతులకు రూ. 2 లక్షల రుణ మాఫీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాహ సోపేతమైన నిర్ణయమని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. గురువారం అమరచింత మండల కేంద్రంలో రైతు రుణమాఫీపై రైతులు, కాంగ్రెస్ శ్రేణులతో కలసి ఆయన సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ విగ్రహం నుంచి ఎద్దుల బండ్లతో యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా వరకు ఊరేగింపు నిర్వహించి అక్కడ సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి రైతులతో కలసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 10 ఏండ్లుగా కేసీఆర్ ప్రభుత్వం రైతుల పట్ల వివక్షత చూపుతూ రైతు రుణమాఫీ చేయడంలో విఫలమయ్యారని విమర్శించారు. అమరచింత మండలంలోని 480 మంది రైతులకు 8 కోట్ల 77 లక్షలు రుణ మాఫీ కై బ్యాంకుల్లో జమ చేయడం జరిగిందని తెలిపారు. అమరచింతలో చేనేత కార్మికులు, బీడీ కార్మికులు అధిక సంఖ్యలో ఉన్నారని, చేనేత కార్మికులు ఆర్థికంగా ఎదగడానికి ఇక్కడ చేనేత పార్కు కోసం రూ. 500 కోట్లతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రతిపాదనలు పంపానన్నారు. అదేవిధంగా అమరచింత మండల అభివృద్ధికై బిటి రోడ్లు, సీసీ రోడ్లు నిర్మాణంకై నిధులను మంజూరు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నారాయణపేట జిల్లా నాయకులు గౌనినోళ్ళ గోవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అయూబ్ ఖాన్, మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ కిసాన్ సంఘం మండల అధ్యక్షుడు లక్ష్మీకాంతరెడ్డి, పట్టణ అధ్యక్షుడు అరుణ్ కుమార్, మాజీ ఎంపిటిసి తిరుమలేష్, నాయ కులు పోసిరి గారి విష్ణు యాదవ్, హనుమంతు నాయక్, ప్రకాశం, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్‌లో..

ఆత్మకూరు: పట్టణంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో రైతు రుణమాఫీపై సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పట్టణ శివారులోని బాలకిష్టాపురం వద్ద గల ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి అనంతరం ఆత్మకూరు పట్టణం పురవీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించి గాంధీచౌక్‌లో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణమాఫీ ప్రారంభించిందన్నారు. ఈ కార్యక్రమంలో గీత సంఘం రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజు గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పరమేష్, పట్టణ అధ్యక్షుడు నల్లగొండ శ్రీనివాసులు, నియోజకవర్గ యువజన సంఘం నాయకులు తులసిరాజు, ఆత్మకూరు మండలం మాజీ అధ్యక్షులు రహమతుల్లా, కాంగ్రెస్ మహిళా సంఘం నాయకురాలు విజయలక్ష్మి, అనిత, వివిధ గ్రామాల నాయకులు, ఎస్సీ, బీసీ, మైనార్టీ, సెల్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరులో...

పెబ్బేరు: పెబ్బేరు మండలం కంచిరావుపల్లి రైతు వేదిక వద్ద కాంగ్రెస్ నాయకులు సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల రైతు వేదిక క్లస్టర్ సమన్వయకర్త, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన రుణమాఫీ మాట నిలబెట్టుకున్నారని, మొదటి విడత గురువారం రోజు లక్ష రూపాయల వరకు రుణమాఫీ అమలు చేశారన్నారు. అనంతరం పెబ్బేరు సుభాష్ చౌరస్తా దగ్గర బాణాసంచాకాల్చి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ సాగర్, సురేందర్ గౌడ్, రంజిత్‌కుమార్, యుగంధర్‌రెడ్డి, వెంకట్ రాములు, దయాకర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, ఎల్ల స్వామి, భాను ప్రకాశ్‌రెడ్డి, గంధం రాజశేఖర్, సత్యం, సత్యనారాయణ రెడ్డి, కృపాకర్ రెడ్డి, నరసింహనాయుడు, షకీల్, సర్వేశ్వర్, శివ, శివసాయి, ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వీపనగండ్ల మండలంలో..

వీపనగండ్ల: మండల కేంద్రంతో పాటు గోపాల్ దిన్నే, గోవర్ధనగిరి, పుల్గర్‌చర్ల, కల్వరాల, తూము కుంట బొల్లారం, కొర్లకుంట, నాగర్ల బండ తండ, పలు గ్రామాలో రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు రైతు రుణమాఫీపై సంబురాలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా బాణా సంచా కాలుస్తూ స్వీట్లు పంపిణీ చేసి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లురవి చిత్రపటాలకు పాలభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పాన్‌గల్ సింగల్ విండో మాజీ చైర్మన్ బాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్ గౌడ్, గోపాల్ నాయక్, అఖిల్, నాగర్ల బండ తండా గ్రామ నాయకులు రత్నావత్ గోపాల్, భావన రాజులాలు, సీత్రం, తిరుపతి వివిధ గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్‌నాయకులు పాల్గొన్నారు.



పెబ్బేరులో రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



వీపన్‌గండ్లలో పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఏక పక్షంగా ఇచ్చిన ఓఆర్సీని నిలిపివేయాలి

నవతెలంగాణ-పెబ్బేరు

ఆర్డీవో ఏకపక్షంగా ఇచ్చిన ఓఆర్సీని నిలిపివేయాలంటూ గురువారం తాసీల్దార్ కార్యాలయం ఎదుట రైతులు, ప్లాట్ల కొనుగోలుదారులు ఆందోళన చేపట్టారు. వారికి కాంగ్రెస్ నాయకులు దయాకర్ రెడ్డి, రంజిత్ కుమార్, సత్యనారాయణ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెబ్బేరు జాతీయ రహదారి 44 సమీపంలోని 458, 545, 555సర్వే నెంబర్లలో 16 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. అందులో కొందరు రైతులు సాగులో ఉన్నారు. మరికొందరు కనకదుర్గ, శ్రీనివాస పేర్లపై వెంచర్లు వేసి ప్లాట్లను విక్రయించారు. కాగా అందులోని 13 ఎకరాల 39 గుం టల భూమి హైదరాబాద్‌కు చెందిన ముగ్గురు వ్యక్తులకు చెందిందంటూ ఆదివారం రాత్రి 7 గంటలకు సాగులో ఉన్న రైతులకు అధికారులు సమాచారం ఇచ్చారన్నారు. హైదరాబాద్‌కు చెందిన వారు అధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చి వనపర్తి ఆర్డీఓ నుంచి ఓఆర్సీ తీసుకున్నారన్నారు. కాగా ఆర్డీవో కూడా సాగులో ఉన్న రైతులను విచారించకుండా ఏకపక్షంగా 13 ఎకరాల 39 గుంటల భూమికి ఓఆర్సీ (నెం.490/2022) జారీ చేశారని ఇది ఎంతవరకు సమంజసమని వారు ప్రశించారు.

గతంలో 458 సర్వేనెంబర్‌లో పీజేపీ కెనాల్‌కు 26 గుంటలు, జాతీయ రహదారి 44 ఒక ఎకరా 24 గంటలు అవార్డు అయిందని అందు కు భూమి యజమానులకు ప్రభుత్వం డబ్బులు కూడా చెల్లించిందన్నారు. అందులో 34 గంటల భూమికి నాలా, ప్లాట్లకు అనుమతి రాగా 4 ఎకరాల భూమికి గ్రామపంచాయతీ ప్లాట్ లకు అను మతి ఇచ్చిందన్నారు. అలాంటి భూమిని పరి శీలించకుండా ఓఆర్సీ ఎలా ఇస్తారన్నారు. ఆర్డీఓ జారీ చేసిన ఓఆర్సీని నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు. గత మూడు రోజులుగా వివిధ రూపాల్లో ఆందోళన చేస్తున్న రైతులు, ప్లాట్ల కొనుగోలు దారులు వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా రైతులు, ప్లాట్ల కొనుగోలు దారు లకు న్యాయం జరిగేలా చూస్తామని చెప్పినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. అనంతరం ఓఆర్సీని నిలిపివేయాలని తాసీల్దార్ లక్ష్మికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సాగులో ఉన్న రైతులు, ప్లాట్ల కొనుగోలు చేసినవారు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మోసపూరిత లావాదేవీలపై 19న అవగాహన సదస్సు

నవతెలంగాణ-వనపర్తి రూరల్

మోసపూరిత, అనుమానిత లావాదేవీలపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఈ నెల 19న అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు ఆదాయ శాఖ అధికారి ఎం.మనోజ్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సదస్సులో ఆదాయపు పన్ను రిటర్న్ దాఖల్లో పాటించవలసిన విధివిధానాలు, నిబంధనలపై అవగాహన కల్పిస్తారన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

వనపర్తి రూరల్: తెలంగాణ రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గ్రూప్-2 పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవతున్న మైనారిటీ వర్గానికి చెందిన వారు ఉచిత మాక్ టెస్ట్‌కు క్యూఆర్ స్కానర్ ద్వారా దరఖాస్తు చేసుకోవడానికి జులై 30 వరకు అవకాశం ఉంటుందని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఎస్ పద్మావతి గురువారం ప్రకటనలో తెలిపారు మరిన్ని వివరాల కొరకు జిల్లా మైనారిటీల సంక్షేమ శాఖ అధికారి కార్యాలయం లేదా, ఫోన్ నెంబర్ 7207854914 ను సంప్రదించాలని ఆమె తెలిపారు.

రెండు రోజుల్లో గుడిపల్లి రిజర్వాయర్ నుంచి సాగునీరు విడుదల: ఎమ్మెల్యే మేఘారెడ్డి

నవతెలంగాణ- వనపర్తి రూరల్

రెండు రోజుల్లో గుడిపల్లి రిజర్వాయర్ నుంచి సాగునీటి విడుదల చేస్తామని ఎమ్మెల్యే మెఘారెడ్డి అన్నారు. గురువారం ఆయన గుడిపల్లి రిజర్వాయర్‌ను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆల్మట్టి , నారాయణపూర్ ప్రాజెక్టు గేట్లు ఎత్తడంతో జూరాల ప్రాజెక్టుకు వరద పెరిగిందని నేడో, రేపు జూరాల గేట్లు ఎత్తిన అనంతరం గుడిపల్లి నుంచి సాగునీరు విడుదల అవుతుందని ఆయన అన్నారు. సాగునీటిపరంగా అన్నదాతలు ఎవరు అధైర్య పడద్దని అవసరమైతే తన సొంత నిధులతో కెనాలకు మరమ్మత్తులు చేసి నియోజకవర్గంలోని ప్రతి ఎకరాక సాగునీరు అందిస్తానని ఆయన అన్నారు. గుడిపల్లి రిజర్వాయర్ వద్ద ఉన్న సమస్యలకు సంబంధించిన ప్రతిపాదనలు తయారుచేసి ఇవ్వాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే సూచించారు ఈ కార్యక్రమంలో రేవల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పర్వతాలు , మాజీ ఎంపీపీ సత్యశీలారెడ్డి, నాయకులు జైపాల్ రెడ్డి అచ్యుత రామారావు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రేవల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ పరిశీలన

రేవల్లి మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను గురువారం ఎమ్మెల్యే తూడిమేగారెడ్డి సందర్శించారు. శిధిలావస్థలో ఉన్న గదులను ఆయన పరిశీలించి వాటి పటిష్టతకు కావలసన చర్యలను చేపడతామని తెలిపారు. ఆసుపత్రిలోని వైద్యుల వివరాలను, రోగులకు అందించే చికిత్స గురించి ఆయన అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రి అభివృద్ధికి చర్యలు చేపడతామన్నారు.

బొల్లారంకు బస్సు సౌకర్యం కల్పించండి

- కొల్లాపూర్ డిపో మేనేజర్‌కు ప్రజా సంఘాల వినతి



నవతెలంగాణ-వీపనగండ్ల

మండల పరిధిలోని బొల్లారం గ్రామానికి కొల్లాపూర్ నుంచి పెంట్లవెల్లి , కొండూరు, బొల్లారం మీదుగా వనపర్తి వెళ్లేందుకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలంటూ గురువారం సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో కొల్లాపూర్ ఆర్టీసీ డిపో మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మేకల ఆంజనేయులు మాట్లాడుతూ గ్రామానికి వచ్చే బస్సును కరోనా సంభవించినప్పటి నుంచి నిలిపి వేశారన్నారు. దీంతో మూడు సంవత్సరాలుగా గ్రామస్తులు, పాఠశాల, కళాశాలకు వెళ్లే విద్యార్థులు ఇబ్బందులు పడుతూ కేతేపల్లి రోడ్డు వరకు 8 కిలోమీటర్లు నడిచి వెళ్తున్నారన్నారు. గ్రామానికి బస్సును పునరుద్ధరించాలని అనేకసార్లు అధికారులకు వినతి పత్రాలు అందజేశామని, మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లామన్నారు. గత నెలలో కూడా ఆర్టీసీ అధికారులకు వినతి పత్రం అందజేసినా పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బస్సును పునరుద్ధరించాలని లేకుంటే ఆయా గ్రామాల ప్రజలను సమీకరించి ఆందోళన చేపడ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర నాయకుడు శివ వర్మ వనపర్తి జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు వి.కృష్ణయ్య సీఐటీయూ జిల్లా నాయకులు బాలగౌడ్, శ్రీనివాసులు, రామకృష్ణ, పరమేశ్వర్ వై.నారాయణ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభావంత విద్యార్థులకు బహుమతులు

నవతెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 2023-24 సంవత్సరం పదో తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు 1980-81 బ్యాచ్ విద్యార్థులు గురువారం క్యాష్‌ప్రైజ్, పుస్తకా లను అందజేసినట్లు ప్రధానోపాధ్యాయుడు విష్ణువర్ధన్ రావు తెలిపారు. కార్యక్రమంలో కార్యక్రమంలో జి.బుచ్చారెడ్డి, ఎం.వెంకటేశ్వర్ రెడ్డి, బి.సాయిరెడ్డి, పి శ్రీనివాసులు, బి శ్రీనివాస్ శెట్టి, జి శ్రీనివాసులు, కె సత్యనారాయణ రెడ్డి, కె నాగరాజ్, ఎం నాగేశ్వరయ్య, బి యాదగిరి శెట్టి, పి.సాయి రెడ్డి, కె.బ్రహ్మానందరెడ్డి, జి అరుంధతి తదితరులు పాల్గొన్నారు.

బాధితుడిని పరామర్శించిన మాజీ జెడ్పీటీసీ

నవతెలంగాణ- మదనాపురం

మదనాపురం మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన మండల బీఆర్ఎస్ నాయకులు అనిమోని మాసన్న యాదవ్ తండ్రి అనారోగ్యంతో బాధపడుతు కొత్తకోటలోని హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న మాజీ జెడ్పీటిసి కృష్ణయ్య యాదవ్ బాధితుడిని పరామర్శించారు. ఆయన వెంట దేవరకద్ర నియోజకవర్గ బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు జయంతమ్మ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మనోజ్ కుమార్, నాయకులు రాజేందర్ తదితరులు ఉన్నారు.

పేద వాయిద్య కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

నవతెలంగాణ- పెబ్బేరు

తెలంగాణ ప్రభుత్వం పేద వాయిద్య కళాకారులను తెలంగాణ రాష్ట్ర మంగళ వాయిద్య కళాకారుల సంఘం అధ్యక్షుడు అనిల్ కుమార్ కోరారు. గురువారం పెబ్బేరులోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో పెబ్బేరు వాయిద్యా కళాకారుల బృందం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దొడ్డ అనిల్‌కుమార్, పరమేష్ తదితరులు పాల్గొని స్కూల్ అసిసెంట్‌గా పదోన్నతి పొందిన నాయకంటి వెంకటేశ్వర శర్మను స్మానించారు. కార్యక్రమంలో నాయకంటి వెంకటేశ్వర శర్మ తదితరులు పాల్గొన్నారు.

3
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
శుక్రవారం | జూలై 19, 2024 | www.navatelangana.com

రుణమాఫీపై మహిళా రైతు సంతోషం

- సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులకు కృతజ్ఞతలు



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

పంట రుణం మాఫీపై మహిళా రైతు వసంతపురం రాములమ్మ సంతోషం వ్యక్తం చేశారు. రుణమాఫీ చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆమె ధన్యవాదాలు తెలిపారు. గురువారం కొల్లాపూర్ మండల పరిధిలోని రామాపురం గ్రామంలో గల రైతు వేదికలో పంట రుణమాఫీ కార్యక్రమంపై రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులు రైతులు పాల్గొన్నారు. అనంతరం గ్రామ మహిళా రైతు వసంతపురం రాములమ్మ మాట్లాడుతూ తనకున్న రూ.60వేల పంట రుణాన్ని సీఎం మాఫీ చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తు ధన్యవాదాలు తెలిపారు. తనకున్న ఎకరం పొలంలో వరి, వేరుశనగ పంటలను సాగు చేస్తున్నట్లు ముఖ్యమంత్రికి ఆమె వివరించారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ పెబ్బేటి కృష్ణయ్య, ఆర్డీవో నాగరాజు, వ్యవసాయ ఏడీఏ రవి, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అంగన్వాడీ కేంద్రాలలో విద్యాబోధన : సీడీపీఓ



నవతెలంగాణ-అచ్చంపేట

ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు విద్యాబోధన చేస్తున్నామని అచ్చంపేట ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ ధమయంతి అన్నారు. గురువారం మండల పరిధిలోని హాజీపూర్ అంగన్వాడీ కేంద్రంలో అమ్మ మాట-అంగన్వాడీ బాటలో భాగంగా తల్లులతో సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆమె మాట్లాడారు. కొత్త పాఠ్య ప్రణాళిక ప్రకారం అంగన్వాడీ సెంటర్‌లో ఇంగ్లీష్ బోధన జరుగుతుందన్నారు. 3ఏళ్ల నుంచి 5ఏళ్ల వరకు చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలన్నారు. అంగన్వాడీ స్కూల్‌కి కొత్త సిలబస్ ప్రకారం మెటీరియల్ పంపిణీ చేస్తామని, తల్లులకు మెటీరియల్ డిజిటల్ స్క్రీన్ పై చూపించారు. అదేవిధంగా భేటీ బచావో బేటి పడావో కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. జెండర్ ఈక్వాలిటీ, మహిళలపై చట్టాలు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వెంకటమ్మ, రేణుక, సూపర్ వైజర్స్ రాజేంద్ర, సునీత, తల్లులు, కిశోర బాలికలు ఉన్నారు.

రైతుల కళ్ళల్లో వెల్లి విరిసిన ఆనందం

- మండల కో-ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ కరీం



నవతెలంగాణ-కోడేరు

రైతుల కళ్ళల్లో ఆనందం వెల్లి విరిసిందని కోడేరు మండల కో-ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ కరీం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణమాఫీ చేయడం ఎంతో హర్షనీయమన్నారు. ఎన్నిక మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగానే రైతులకు రెండు లక్షల రుణమాఫీలో భాగంగా నేడు లక్ష రూపాయల రుణమా ఫీని పూర్తి చేసుకున్నామన్నారు. రైతు రుణమాఫీ కావడంతో రైతుల ఇళ్లల్లో సంబరాలు నెలకొన్నాయన్నారు. సోనియాగాంధీకి, రాహుల్ గాంధీకి, సీఎం రేవంత్ రెడ్డికి ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

12వ వార్డులో జంగిల్ కటింగ్



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

వర్షాకాలంలో వార్డులో ఉన్న ముళ్ల పొదల నుండి విష సర్పాలు సంచారంతో ప్రజలు ఇబ్బంది పడకుండా ముందు జాగ్రత్తగా కౌన్సిలర్ పబ్బు హైమవతి ఎల్ల గౌడ్ 12వ వార్డులో జేసీబీతో జంగిల్ కటింగ్ చేయించారు. రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు పాలనలో 12వ వార్డుకు నిధులు మంజూరు చేయించి వార్డులో నిలిచిపోయిన పనులను పూర్తి చేయిస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కురుమూర్తి, శేఖర్, భాష, పోరెల్లి కృష్ణయ్య, మద్ది లేటి, రవి, వడ్డే కృష్ణయ్య, శివ, వడ్డే మధు ప్రజలు పాల్గొన్నారు.

యాదయ్య గౌడ్ బృందానికి ఘనం స్వాగతం



నవ తెలంగాణ-అచ్చంపేట

తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకుడు చంద్రబాబు నాయుడు ఆంధ్రప్ర దేశ్ రాష్ట్రానికి నాలుగోసారి ముఖ్యమంత్రి అయ్యారు. చంద్రబాబుపై అభిమానంతో యాదయ్య గౌడ్ బృందం హైదరాబాద్ బాలాజీ దేవాలయం నుండి శ్రీశైలం దేవస్థానం వరకు పాదయాత్ర చేస్తున్నారు. గురువారం అమ్రాబాద్ మండలం మున్ననూరుకు చేరుకున్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. చౌరస్తాలో స్థానిక తెలుగు దేశం పార్టీ నాయకులు వారికి ఘనంగా స్వాగతం పలికారు. టీడీపీ నాయకులు రాజశేఖర్ రావు, సత్యనారాయణ, వెంకట్ రమణ, పాండు, కృష్ణయ్య, మునీర్, ఇస్మాయిల్, రాము ఉన్నారు.

జేఎల్ పదోన్నతులు ఇవ్వండి : ఎస్‌టీయూ

బల్మూరు : రాష్ట్రోపాధ్యాయ సంఘం నాగర్‌కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొత్త శ్రీధర్‌రావు ఎన్నికవ్వడం పట్ల జడ్పీహెచ్ఎస్ బల్మూరు ప్రధానోపాధ్యాయులు ఏ. నరేందర్ రెడ్డి, స్టాఫ్ సెక్రటరీ ఎండి.రజాక్, ఉపాధ్యాయ బృందం హర్షం ప్రకటి స్తూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో మండల విద్యాధికారుల సమస్యలను పరిష్కరించి, కొత్త మండలాలకు ఎంఈఓ పోస్టులను మంజూరు చేయాలని, అర్హత గల ఉపాధ్యాయులకు జేఎల్ పదోన్నతులు కల్పించాలన్నారు. ఫస్ట్ జూలై నాటికి జీహెచ్ఎం ఖాళీలను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని, ఇంకా ఎస్జీటీ ఉపాధ్యాయులు ఒకటికంటే ఎక్కువ పోస్టులకు పదోన్నతి పొంది ఏదో ఒక పోస్టులో చేరిన అనంతరం మిగిలిపోయిన పోస్టులలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. తొలి ఉపాధ్యాయ సంఘంగా 77ఏళ్ల ఎస్టీయూ అనేక ఉపాధ్యాయ హక్కులను సాధించిందని, వాటిని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉపాధ్యాయులకుదన్నారు.

వైభవంగా మడేలయ్య ఉత్సవాలు



కొల్లాపూర్ రూరల్ : కొల్లాపూర్ మండల కేంద్రంలోని మడేలయ్య స్వామి ఉత్సవాలలో భాగంగా గురువారం డప్పు వాయిద్యాలతో స్వామివారిని ఘనంగా కొల్లాపూర్ పురవీధులలో ఊరేగించారు. ఈ సందర్భంగా కొల్లాపూర్ పట్టణ రజక సంఘం అధ్యక్షుడు తిప్పరాజుల శ్రీనివాస్ మాట్లాడుతూ మడేలయ్య స్వామిని రజక వృత్తిదారులు తమ కుల దైవంగా భావించి ప్రతి ఏటా రజక వృత్తిదారులందరం కలిసి భక్తిశ్రద్ధ లతో పూజించి డప్పు వాయిద్యాలతో వైభవంగా ఊరేగిస్తామన్నారు. కార్యక్రమంలో రజక సంఘం గౌరవ అధ్యక్షులు టి.నరసింహ, సత్యనారాయణ, కే.స్వాము లు, బెక్కెం వెంకటస్వామి, ఆర్.శివశంకర్, కార్యదర్శి టి.పరశురాముడు, కోశాధికారి టి.శేఖర్, ఉపాధ్యక్షులు టి.జగదీష్ పాల్గొన్నారు.

ఘనంగా తొలి ఏకాదశి పూజలు



బిజినేపల్లి : మండలంలోని ఖానాపూర్ గ్రామంలో తొలి ఏకాదశిని పురస్కరించుకొని గ్రామంలోని ప్రజలు సుఖ సంతోషాలతో పంటలతో జీవించాలని కోరుతూ మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామంలోని ఊర చెరువుకు గ్రామస్తులు గురువారం ఘనంగా పూజలు నిర్వహించారు. చెరువు తూము వద్ద ప్రత్యేక పూజలు చేసి నైవేద్యం సమర్పించారు. అనంతరం భజనలు కీర్తనలతో వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు ర్యాలీ నిర్వహించి వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామస్తులకు తీర్థ ప్రసాదాలు వరద పాయసాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు కావలి వెంకటయ్య, మిద్దె యాదయ్య, సింహారెడ్డి హనుమంత్ రెడ్డి, కొండల్ రెడ్డి, నటల బాలస్వామి, వరదాచారి రవి, నారాయణ, జయ రాములు, కోటయ్య, ఆంజనేయులు, గౌండ్ల సుధాకర్, ఎడ్ల శ్రీశైలం, తదితరులు ఉన్నారు.

సీఎంకు ధన్యవాదాలు : కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు

నాగర్‌కర్నూల్ రూరల్ : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్‌లో ఇచ్చిన 6 గ్యారంటీ హామీలను వరుస క్రమంలో అమలు చేస్తున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కేతూరి రంగస్వామి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ రైతు డిక్లరేషన్‌లో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు ఏకకాలంలో రెండు లక్షలు రుణమాఫీ చేస్తుందని రాహుల్ గాంధీ ప్రకటించారు. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే రైతులకు రెండు లక్షల రుణమాఫీని నేటి నుండి నేరుగా ఆ రైతు రుణ బ్యాంకు అకౌంట్‌లో జమ చేస్తున్నదన్నారు.

ముదిరాజుల సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తా : ఎమ్మెల్యే



నవతెలంగాణ-కందనూలు

ముదిరాజుల ప్రధాన సమస్య అయిన బీసీ-డి గ్రూప్ నుండి బీసీ-ఏ గ్రూపు గ్రూపు మార్పు సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి న్యాయమైన డిమాండ్ పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి హామీ ఇచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ముదిరాజు సంఘానికి సంబంధించిన నాయకులు ఎన్నికల ముందు తమకు ఇచ్చిన హామీ అయిన గ్రూపు మార్పు సమస్యను పరిష్కరించాలని అందుకు సహకరించాలని వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సమస్యను పరిష్కరించేందుకు జిల్లాలోని ఎమ్మెల్యేలు అందరం కలిసి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని అదేవిధంగా నియోజకవర్గంలో ఉన్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

రైతన్నకిచ్చిన మాట నిలబెట్టుకున్నాం : మంత్రి



కొల్లాపూర్..

నవతెలంగాణ-కొల్లాపూర్/కొల్లాపూర్ రూరల్

రైతన్నకిచ్చిన మాట నిలబెట్టుకున్నామని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గురువారం రైతు రుణమాఫీ విడుదల సందర్భంగా డా.బీఆర్. అంబేద్కర్ సచివాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా కొల్లాపూర్ మండలం రామాపురం రైతు వేదిక వద్ద రైతులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి మంత్రి సీఎం ప్రసంగాన్ని విన్నారు. అనంతరం రుణమాఫీ పొందిన రైతులతో కలిసి హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు చేసుకున్నారు. ముఖ్యమంత్రికి అన్నదాతలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి, మొదటి విడతగా రూ.లక్ష లోపు రుణమాఫీకి ఇవాళ శ్రీకారం చుట్టిందన్నారు. రుణమాఫీతో పండగ జరుపుకుంటున్న రైతులందరికీ మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. రైతుల పక్షాన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీకి, సీయం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీయం భట్టివిక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. వరంగల్ రైతు డిక్లరేషన్‌లో రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను సీఎం నెరవేర్చారని తెలిపారు. సీఎం సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కోసం కృషి చేస్తుందని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చిందని, ఆర్థికంగా కొంత ఒడిదుడుకులు ఉన్నప్పటికీ రుణమాఫీపై కీలక నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. రుణమాఫీతో రైతులు అప్పుల భారం నుంచి బయటపడుతారన్నారు. రుణమాఫీ



కొల్లాపూర్ రూరల్..

గత మా బీఆర్ఎస్ ప్రభుత్వానికే సాధ్యం కాలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ ఎలా చేస్తుందనే అతి నమ్మకంతో మాజీ మంత్రి హరీష్ రావు ఆగస్ట్ 15లోగా రుణమాఫీ చేయకపోతే రాజీనామా చేస్తానని ప్రకటించారని గుర్తు చేశారు. ఇచ్చిన మాటకు కట్టుబడి సీఎం రేవంత్ రెడ్డి రైతు రుణమాఫీ చేశారన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ బదావత్ సంతోష్, వ్యవసాయ అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

బిజినేపల్లి : ప్రజల ఆశీర్వాద ఫలితమే నేడు విజయవంతంగా ప్రారంభించిన రైతు రుణమాఫీ అని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి పేర్కొన్నారు గురువారం మండల పరిధిలోని పాలెం రైతు వేదికలో రైతు రుణమాఫీ నిధుల విడుదల వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే వీడియో కాన్ఫరెన్స్ వీక్షించి మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మిద్దె రాములు, అమృత రెడ్డి, వెంకటస్వామి, దేవరకొండ రామచందర్, రామకృష్ణ, గంగనమని తిరుపతయ్య, నాగేష్, బంగారయ్య మాజీ ఎంపీటీసీ గొర్ల అంజి, జిల్లా మైనార్టీ కార్యదర్శి ఎండి.నజీర్, మైనార్టీ మండల నాయకులు పండ్ల పాషా పాల్గొన్నారు.

తెలకపల్లి : రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభివృద్ధికి పెద్దపీ



బిజినపల్లి..

ట వేసిందని ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి అన్నారు. గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రుణమాఫీ లాంచనంగా ప్రారంభించారు. మండల పరిధిలోని పెద్దూరు గ్రామంలో రైతు వేదిక ద్వారా తెలకపల్లి మండలంలోని వివిధ గ్రామాల రైతులు ఈ కార్యక్రమాన్ని వీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్ (దృశ్య శ్రవణ మాధ్యమం) ద్వారా రుణమాఫీ రైతుల ఖాతాలకు నేరుగా డబ్బులు జమ చేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రాంలాల్, ఏడీఏ కనక రాజు, ఎంపీడీఓ కృష్ణయ్య, బ్యాంక్ ఆఫ్ బరోడా బ్యాంక్ పెద్దూరు మేనేజర్ మోహన్, సింగిల్ విండో ఉపాధ్యక్షులు ఎం.యాదయ్య, మాజీ జడ్పీటీసీ సుమిత్ర, మాజీ ఎంపీపీ బండ పర్వతాలు, సందీప్ రెడ్డి, పెద్దూరు ఏఈఓ రమేష్ రెడ్డి, ఇతర గ్రామాల ఏఈఓలు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

రుణమాఫీ డబ్బులు దుర్వినియోగపరిస్తే కఠిన చర్యలు

- కలెక్టర్ బాదావత్ సంతోష్

నవతెలంగాణ-కందనూలు

తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పటిష్టపరచడానికి, వ్యవసాయ అభివృద్ధికి, రైతుల సంక్షేమాన్ని మెరుగుపర్చడానికి, పంట రుణాల మాఫీని ఒక అత్యవసర పెట్టుబడిగా గుర్తించి రైతులపై ఉన్న ఆర్థిక భారాన్ని తగ్గించాలనే ఉద్దేశంతో అత్యంత ప్రతిష్టాత్మకంగా రైతుల పంట రుణమాఫీని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని, జిల్లాలో అర్హులైన ప్రతి రైతు అకౌంట్‌లో నేరుగా ప్రభుత్వం విడుదల చేసిన రుణమాఫీ డబ్బులు జమ చేయాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ బ్యాంకర్లను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ పథకం అమలుపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాలులో గురువారం బ్యాంకర్లు, వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2018 డిసెంబర్ 12న, ఆ తర్వాత మంజూరైన లేక రెన్యువల్ అయిన రుణాలకు, డిసెంబర్ 9, 2023 నాటికి 2 లక్షల రూపాయల



బకాయి ఉన్న పంట రుణాలకు ఆగస్టు 15లోగా రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలోని అర్హులైన రైతులందరికీ రూ.లక్ష లోపు రుణాలు 46, 780 రైతులకు మాఫీ చేయనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ప్రభుత్వం అందించే రుణమాఫీ డబ్బులను నేరుగా లబ్ధిదారుడైన అకౌంట్‌లోకి డబ్బులు విడుదల చేయాలన్నారు. గురువారం సాయంత్రం వరకు లక్ష రూపాయల వరకు ఉన్న బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఖాతాల్లోకి విడుదల చేస్తామన్నారు. రుణమాఫీ డబ్బులు రైతుల అవసరాలకు వినియోగించుకునేలా బ్యాంకర్లు సహకరించాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు తమ మండలాల పరిధిలోని కార్యాలయాల్లో ప్రత్యేక ఫిర్యాదుల విభాగాన్ని ఏర్పాటు చేయాలని, రుణమాఫీ అందని రైతులు ఫిర్యాదు కేంద్రాలకు వస్తే వాటి గల కారణాలను తెలియపరచి వారి సమస్యలను 30 రోజుల్లో పరిష్కరించి వారికి రుణమాఫీ అందేలా కృషి చేయాలన్నారు. రుణమాఫీ డబ్బులు దుర్వినియోగ చేస్తే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రుణమాఫీ 100శాతం పూర్తిచేసే మండల వ్యవసాయ అధికారులు, బ్యాంకర్లను గుర్తించి వారికి ప్రత్యేక సన్మానం చేస్తామన్నారు. ఆగస్టు 15 నాటి వరకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ పూర్తి అవుతుందని, అప్పటివరకు రైతుల నుండి వచ్చే ఫిర్యాదుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. రైతులు బ్యాంకులు, వ్యవసాయ అధికారి కార్యాలయాలకు వెళ్లి వారి సమస్యలను మంచి వాతావరణంలో పరి ష్కరించుకున్నామని రైతులు చెప్పే సమాచారాన్ని సేకరిస్తామన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ కె.సీతారామారావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి చంద్రశేఖర్, లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసులు, బ్యాంక్ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అలరించిన మొహరం సంబరాలు

- మొక్కులు చెల్లించుకున్న ఎమ్మెల్సీ గోరటి వెంకన్న
- ముగిసిన మొహరం వేడుకలు



నవతెలంగాణ-తెలకపల్లి

హిందూ ముస్లింల సఖ్యతకు మతసామరస్యానికి చిహ్నంగా ప్రజలు అత్యంత వైభవంగా వారం రోజులపాటు నిర్వహించుకుంటున్న మొహరం వేడుకలు గురువారం వైభవంగా ముగిశాయి. మొహరం సందర్భంగా బుధవారం రాత్రి సొంత గ్రామమైన గౌరారం గ్రామానికి చేరుకున్న ప్రజాకవి, వాగ్గేయకారుడు, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న పీర్లకు తన మొక్కుబడులు చెల్లించుకుని మొహరం సంబరాలలో పాల్గొన్నారు. అదేవిధంగా తెలకపల్లి మండలంలోని పెద్దూరు, తెలకపల్లి, గౌరారం, రాకొండ, లక్నరం, ఆలేరు, చిన్న ముద్దునూరు, అనంతసాగర్, బండపల్లి, గౌరెడ్డిపల్లి, కమ్మరెడ్డిపల్లి, బొప్పల్లి, అనంతసాగర్, తదితర గ్రామాలలో ప్రజలు, భక్తులు మొహర్రం వేడుకలను ఘనంగా నిర్వహించారు. పీర్లలకు మొక్కుబడులు ఉన్నవారు గురువారం ఉదయం పొట్టేళ్లతో కందూరు నిర్వహించి తమ భక్తిని చాటుకుంటారు. భక్తులు వివిధ వేషధారణతో మండల ప్రజలను అలరించారు. బెల్లం పానకం తయారు చేసి ప్రజలకు పంచి పెట్టారు. చివరి రోజు అందరూ కలిసి అలాయ్ ఆడారు. అనంతరం పీర్లకు బొంగులు చల్లుతూ 'దట్టిలన్న మాయలేదు పోతాడేమో కాసిమ' అంటూ పాటలు పాడుతూ పీర్లకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

చిన్నారికి జూపల్లి యువసేన నాయకుల ఆశీర్వదం

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మున్సిపాలిటీ 11వ వార్డు కౌన్సిలర్ బోరెల్లి కరుణ, మహేష్, సంగెం ఆహ్వానం మేరకు వారి మేన కోడలు పుట్టుచీర కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ, జూపల్లి యువసేన నాయకులు పాల్గొని అక్షింతలు వేసి చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, జూపల్లి యువసేన నాయకులు పాల్గొన్నారు.



ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం రూ.18 వేలు ఇవ్వాలి : సీఐటీయూ



నవతెలంగాణ-కందనూలు

ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం రూ.18వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొందిల రామయ్య డిమాండ్ చేశారు. గురువారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆశ వర్కర్లకు పిక్స్ వేతనం రూ.18వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని క్యాంపు కార్యాలయ అధికారి పరశురాములుకి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ వర్కర్లుసమ్మె చేస్తున్న సందర్భంగా కాంగ్రెస్ ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం రూ.18వేలు, ఉద్యోగ భద్రత ప్రమాదబీమా, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇస్తామని హామీ ఇచ్చింది. ఆశాల సమస్యల పరిష్కారం కోసం ఐఏఎస్ అధికారి ఆధ్వర్యంలో కమిటీ వేస్తామన్నారు. ఆశా వర్కర్ల సమస్యలు ఇబ్బందులను పరిశీలించి ఒక నివేదికను తయారు చేసి అమలు చేస్తామన్నారు. ఆ శాఖ కమిషనర్ కరోనా రిస్క్ అలవెన్స్, పీఆర్సీ, ఏరియర్స్, రూ.50 లక్షల ఇన్సూరెన్స్, మట్టి ఖర్చుల కోసం రూ.50వేలు ఇస్తామని హామీలు ఇచ్చారు. కాబట్టి అదేవిధంగా స్థానికంగా ఉన్న సమస్యలు పరిష్కరించాలని జిల్లా వైద్యాధికారికి ఎన్నిసార్లుఫిర్యాదు చేసిన సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. పై సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వ ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు జయమ్మ, వరలక్ష్మి, మాణిక్యమ్మ, లక్ష్మి, జయశ్రీ, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ : ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం రూ.18వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్య



క్షులు డి.ఈశ్వర్ గురువారం రాష్ట్ర కమిటీ పిలుప మేరకు ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం రూ.18వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో కొల్లాపూర్ ఆర్డీఓ కార్యాలయం నుంచి ర్యాలీ నిర్వహించి కొల్లాపూర్ మంత్రి క్యాంపు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని క్యాంపు కార్యాలయ అధికారి రమేష్‌కి ఇచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.దశరథం, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీదేవి, గౌరమ్మ, రాణి, సునీత, మమతా, కరుణ, శివలీలా, శారద, ఒకలా దేవి, రమణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

అరకోర వసతులతో మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల

- బీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ
- నూతన ప్రభుత్వ భవనాన్ని ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ - తెలకపల్లి

మండల కేంద్రంలో కొనసాగుతున్న మహాత్మ జ్యోతిబాపూలే వెనకబడిన తరగతుల సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల ప్రైవేటు అద్దె కోళ్ల ఫారంలో విద్యార్థులకు అరకొర వసతులతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ప్రభుత్వం చొరవ తీసుకొని అన్ని వసతులతో కూడిన నూతన ప్రభుత్వ భవనాన్ని ఏర్పాటు చేయాలని బీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు. గురువారం బీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ గురుకుల పాఠశాలలో చదువుతున్న 425 మంది విద్యర్థులకు కనీసం మౌలిక వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులని వీరిని కేవలం రేకుల షెడ్డులో వుంచి విద్యను అభ్యసించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. పాఠశాలకు కనీసం కాంపౌండ్ వాల్ కూడా లేకపోవడం చాలా దౌర్భాగ్యమైన పరిస్థితి అన్నారు. అదేవిధంగా పాఠశాలలు ప్రారంభించి నెల రోజులు



దాటినా ఇప్పటికీ విద్యార్థులకు యూనిఫామ్‌లు రాకపోవడం చాలా బాధాకరమైన పరిస్థితి అని అన్నారు. కొంత మంది విద్యార్థులకు నోటు బుక్కులు రాలేదన్నారు. రానటువంటి నోటు బుక్కులు వెంటనే పంపిణీ చేసేలా అధికారులు చొరవ తీసుకోవాలని కోరారు. అదేవిధంగా రాత్రి సమయాల్లో పాఠశాలలోకి పాములు, తేళ్ళు, కప్పలు లాంటివి రాకుండా ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. వర్షం కురిస్తే వసతి గృహ, పాఠశాల ఆవరణలో నీళ్ళు నిలిచిపోయే పరిస్థితి వుందని దీనివల్ల విద్యార్థులకు దోమలు కుట్టి వివిధ విష జ్వరాలు వచ్చే అవకాశం ఉందన్నారు. కాబట్టి తక్షణమే హాస్టల్ ఆవరణ చుట్టూ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆ పాఠశాల నుంచి కొన్ని రోజుల క్రితం ప్రమోషన్ వల్ల హిందీ,ఫిజికల్ సైన్స్,లైబ్రరీ,తెలుగు సబ్జెక్టులకు సంబంధించిన ఉపాధ్యాయులు బదిలీ కావడం వల్ల ఆయా సబ్జెక్టులకు సబంధించిన ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. పాఠశాల ప్రాంగణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ మండల అధ్యక్షులు బాల్ నాగులు, నాగర్‌కర్నూల్ పట్టణ అధ్యక్షులు మధు, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రైతు సంబరాలు

నవతెలంగాణ-కల్వకుర్తి

అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల లోపు రుణాలు తీసుకున్న రైతులకు రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం నడుం బిగించింది. ఈ నేపథ్యంలో రూ.లక్ష లోపు రుణమాఫీ తీసుకున్న రైతులకు నేటి నుంచి వారి రుణాలను మాఫీ చేయడానికి రూ.7వేల కోట్లు నిధులు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ పాల్గొన్నారు.

ఉప్పునుంతల : దేశ చరిత్రలో ఇదొక స్వర్ణయుగం అది కేవలం కాంగ్రెస్తోనే సాధ్యమని అందుకు ప్రత్యక్ష సాక్ష్యం రేవంత్ రెడ్డి హయాంలో రెండు లక్షల రుణమాఫీ శుభ తరుణంలో రైతుల ముఖాల్లో వెల్లువెరిసిన ఆనందమే అందుకు ప్రత్యక్ష సాక్ష్యమని అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. రుణమాఫీ సంబరాల్లో భాగంగా ఆయన మండలంలో గురువారం రోడ్ షో నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు కట్ట అనంతరెడ్డి, అనంత



ఉప్పునుంతలలో..

ప్రతాపరెడ్డి, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

వంగూరు : రైతులను రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ జడ్పీటీసీ కెవిఎన్.రెడ్డి అన్నారు. రైతు రుణమాఫీలో భాగంగా మండల కేంద్రంలో పెద్ద ఎత్తున రైతులతో ర్యాలీ నిర్వహించి మండలంలోని సీఎం సొంత గ్రామం కొండారెడ్డిపల్లి దగ్గర రైతు వేదికలో లైవ్ వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం, మంత్రులు మాట్లాడిన ప్రసంగాన్ని శ్రద్ధగా విన్నారు. అనంతరం సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు పండిత్రావు రమేష్ గౌడ్, పాండురంగారెడ్డి, హరీష్ రెడ్డి, శంకర్ యాదవ్, యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ క్యామ మల్లయ్య, పుల్లయ్య, సూర్య నాయక్, వేమారెడ్డి, వెంకటయ్య యాదవ్ ఉన్నారు.

పెంట్లవెల్లి : మండల కేంద్రంలో లక్ష రూపాయల రుణమాఫీ చేసినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ రైతులు సంబరాలు నిర్వహించారు. ఇందులో భాగంగా పాత బస్టాండ్ నుంచి కొత్త బస్టాండ్ వరకు బైక్ పై ర్యాలీ చేస్తూ బాణాసంచా కాల్చి ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కబీర్, మండల సింగిల్ విండో చైర్మన్ డి.రామన్ గౌడ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఖాజా మైనదిన్, ఎంపీటీసీ సుమలత శేషు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

తాడూరు : మండల పరిధిలోని తాడూరు, ఇంద్రకల్, యాదిరెడ్డిపల్లి వివిధ గ్రామాలలో రైతులు రుణమాఫీ చేసినందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

నాగర్‌కర్నూల్ రూరల్ : మండల పరిధిలోని గగ్గలపల్లి గ్రామంలో జెఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు జమ్ముల సతీష్ రెడ్డి, కొండ నగేష్ ఆధ్వర్యంలో బస్టాండ్ కూడలిలో బాణసంచా కాల్చి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE AT: KALWAKURTHY.
O.S.No. 108 OF 2024

BETWEEN:-

1.Kondreddy Muthamma w/o Late Kondreddy Krishnaiah aged about 39 years occ:Agriculture R/o H.No:3-33 Vangoor Village and Mandal of Ngarkurnool District.
2.Manupati Madhavi w/o Yadaiah D/o Late Kondreddy Krishnaiah aged about 23 years occ: Agriculture R/o H.No:2-38/1 Thumala pally Village and Vangoor Mandal of Ngarkurnool District.
3. Kondreddy Shravani D/o Late Kondreddy Krishnaiah aged about 20 years occ:Student R/o H.No:3-33 Vangoor Village and Mandal of Ngarkurnool District.
4.Kumba Laxmi Devi w/o Kumba Raju D/o Late Kondreddy Krishnaiah aged about 25 years occ:Agriculture R/o H.No:4-84 Gangapur Village and Jadcherla Mandal of Ngarkurnool District.
5.Kondreddy Shivani D/o Late Kondreddy Krishnaiah aged about 18 years occ:student R/o H.No:3-33 Vangoor Village and Mandal of Ngarkurnool District.

...Plaintiffs

And

1.Tahsildar Vangoor Mandal of Nagarkurnool District.
2.To Whom so ever it is concern.

...Defendants

To.
All concerned

Where as the plaintiffs have filed the above Suit against The Tahsildar Vangoor Mandal of Nagarkurnool District,and all concerned/ defendants for declaration that the plaintiffs are the legal heirs of Late Kondreddy Krishnaiah s/o Late Veeraiah H.No:3-33 Vangoor Village and Mandal of Ngarkurnool District,The said suit stands posted on25.07.2024 for appearance and if anybody is having interest or claim,your are hereby directed to appear before the above said Hon'ble court by 10:30 A.M on the said date inperson or through advocate,otherwise the matter will be deci ded ex-parte on the material available on records.

// BY ORDER OF THE COURT//

Counsel for plaintiffs
P.SHIVA KUMAR
Advocate,
Kalwakurthy,Nagarkurnool Dist.
Cell: 9676792319

మహారాజ శ్రీ జూనియర్ సివిల్ జడ్జి కల్వకుర్తి
O.S No. 302 of 2021

Between:-
ఎద్మ లక్ష్మారెడ్డి ... వాది

మరియు

రాత్లవత్ హన్మ ...ప్రతివాది

పైన తెలిపిన నాశ్లైన్స్ అయిన ఎద్మ లక్ష్మారెడ్డి **S/o** రాజిరెడ్డి,వయస్సు 67 సం॥లు, **R/o** కల్వకుర్తి గ్రా॥మండలం,నాగర్‌కర్నూలు జిల్లా.వారు ప్రతివాది అయిన మీపైన కల్వకుర్తి జూనియర్ సివిల్ జడ్జి కోర్టునందు **O.S No. 302/ 2021** కేసు వేసి యుండిరి.ఇట్టి కేసులో మీరు అనగా రాత్లవత్ హన్మ **S/o** రాత్లవత్ లొక్య వయస్సు 48 సం॥ వృత్తి: వ్యవసాయం **R/o** భగత్‌సింగ్ తాండ గ్రా॥ కల్వకుర్తి మం॥ నాగర్‌కర్నూల్ జిల్లా నందు నివాసం యుంటిరి.మీకు కోర్టు నుంచి ఎన్నిసార్లు సమన్లు పంపిన అందడం లేదు.కావున కోర్టువారు ప్రతివాదినకు పేపరు నందు ప్రకటన ఇవ్వవలసిందిగా ఆదేశించడమైనది.ఇట్టి కేసు తేది:26-07-2024న కలదు.పైన తేదిన మీరుగాని,మీ తరపున న్యాయవాదిని కానీ హాజరు కావల్సినదిగా కోర్టువారు ఆదేశించడమైనది.లేనిచో మీకు వ్యతిరేకంగా కోర్టు వారు తీర్పుచెప్పగలరు.

ఇట్లు
కే.అంజనేయులు
న్యాయవాది
కల్వకుర్తి
సెల్: 9553990639

పోలీసు వాహనాలు కండిషన్లో ఉంచుకోవాలి : ఎంటీఓ



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లాలోని దామరగిద్ద, మద్దూర్, కోస్గి పోలీస్ స్టేషన్ల లోని పోలీసు వాహనాల ను ఎంటీఓ ఆర్ఎస్ఐ శివశంకర్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంటీఓ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లో ఉండే పోలీసు వాహనాలు కండి షన్‌లో ఉంచుకోవాలని, ఎప్పటికప్పుడు ఆయిల్ సర్వీసింగ్ చేయించాలని, అవసరమైన మరమ్మతులు చేయించుకోవాలని, వాహ నాల పరంగా ఏమైనా రిపేరు ఉంటే వెంటనే జిల్లా హెడ్ కోటర్స్ కు పంపించాలని, వాహన డ్రైవర్లకు సూచించారు. ప్రతిరోజు వాహనాలను శుభ్రపరుస్తూ ఉండా లని, పోలీసు వాహనాలను అత్యవసర సమయంలో పోలీసు అధికారులకు అందుబాటులో ఉంచుకోవాలని డ్రైవర్లకు సూచించారు.వాహనాల మెయిం టెనెన్స్ సరిగ్గా లేని ఎడల సంబంధిత వాహన డ్రైవర్ల పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. మద్యపానం సేవించి వాహనాలు నడ పరాదని, వాహనాల మెకానిజం పై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెకానిక్ పిసిలు నరసింహ, నరేష్, వాహనాల డ్రైవర్లు, తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మొహర్రం

- నర్వ,రాయికోడ్ గ్రామాలలో పీర్ల ఊరేగింపు



నవతెలంగాణ - నర్వ

నర్వ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని రాయికోడు, సీపూర్, కల్వాల్, పెద్దకడుమూర్, జంగం రెడ్డి పల్లి,రాంపూర్ తదితర గ్రామాలలో మొహరం పండుగ సందర్భంగా బుధవారం రాత్రి గ్రామాల్లో పీర్లను ఊరేగించారు.పవిత్ర మైన మొహరం ను ముస్లింలు, హిందువులు కలసి మెలసి ఎంతో ఘనంగా నిర్వహిం చారు. త్యాగాలకు ప్రతీకగా ఈ పండు గను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. మండలంలోని గ్రామాలలో వేడుకలను పెద్ద ఎత్తున జరుపుకున్నారు. రాయికోడు,సీపూర్,కల్వాల్,పెద్దకడుమూర్,జంగంరెడ్డి పల్లి,రాంపూర్ గ్రామాల లో పీర్ల ముందు యువకులు అలావ్ ఆడారు.యువకులు డప్పు చప్పుళ్లతో నృత్యాలు చేసి ఆకర్షించారు. తొమ్మి ది రోజులుగా మొహరం ఉత్సవాలను కులమతాలకు అతీతంగా జరుపుకు న్నారు.ఉత్సవాలను తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.పీర్ల ఎదుట ఏర్పాటు చేసిన అలాయ్ చుట్టూ హిందూ ముస్లిం యువకులు మహి ళలు కలసి మెలసి ఆటపాటలు ఆడారు.భక్తులు మాలీజాలు,దట్టీలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పీర్లకు సవారీ అయ్యే వారు భక్తులకు భవిష్యవాని వినిపించారు.గ్రామాలు సల్లంగుండాలని పాడి పంటలతో కలకళలాడాలని వేడుకున్నారు.సాయంత్రం గ్రామాల్లో పీర్లను ఊరేగించిన అనంతరం వెళ్లి చెరు వులో నిమజ్జనం చేశారు.గ్రామాల్లో ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా పోలీసులు బందోబస్తును నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



నవ తెలంగాణ - ఊట్కూ ర్

మండల పరిధిలోని ఇడ్లూర్ శంకర్ లింగేశ్వర స్వామి దేవాలయం దగ్గర ఉన్న బ్రిడ్జ్ నుంచి సంక్లాపూర్ పోలాల వరకు సీసీ రోడ్డు నిర్మాణం పనులను గురువారం సింగల్ విండో మాజీ అధ్య క్షులు ఎల్కోటి నారాయణరెడ్డి ప్రత్యేక పూజలు చేసి మండల కాంగ్రెస్ పార్టీ నా య కులు ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కాం గ్రెస్ ప్రభుత్వం హయంలో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నా యని పేర్కొన్నారు. సీసీ రోడ్ పనుల్లో నాణ్యత తో పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. చాలా ఏళ్ల వరకుసీసీ రోడ్డు ఉండే విధంగా పనులు చేపట్టడం జరుగుతుం దన్నారు. ఈ కార్య క్రమంలో స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు , నాయకులు తదిత రులు పాల్గొన్నారు

నిషేధిత గుట్కా ప్యాకెట్ల పట్టివేత



నవతెలంగాణ - నారాయణపేట

టాస్క్ ఫోర్స్, పేట పోలీసుల దాడులలో రూ.7,350ల విలువ జేసే ప్రభుత్వ నిషేధిత గుట్కాలను జిల్లా కేంద్రంలోని సుభాష్ రోడ్ మార్గంలో గురువారం పట్టుకున్నారు. నారాయణపేట మండలం,పెరపళ్ల గ్రామానికి చెందిన నాగరాజ్ నారాయణపేట నుంచి పెరపళ్లకు గుట్కా ప్యాకెట్లు తీసుకెళ్తుంటే సుభాష్‌రోడ్‌లో టాస్క్ ఫోర్స్, నారాయణపేట పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి రూ.7,350ల విలువ జేసే ప్రభుత్వ నిషేధిత అంబర్ జర్దా, గుట్కా ప్యాకెట్లను పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించి నాగరాజ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

ఆలయానికి రూ.5116ల విరాళం అందజేత

నవ తెలంగాణ - మరికల్

మరికల్ పట్టణంలో రైచూర్ రోడ్డుకు సరస్వతి దేవాలయ నిర్మాణానికి గురువారం విద్యా రంగంలో వృత్తిని నిర్వహిస్తు మరికల్ పట్టణం లో నివాసం ఉంటున్నా పెంట్లవెల్లి గ్రామానికి చెందిన కోట్ల రఘుజీవన్, కోట్ల అనిత, కుమారుడు కోట్ల అతిథి జన్మదినం సందర్భంగా మరికల్ పట్ట ణంలో నిర్మిస్తున్న శ్రీ సరస్వతి దేవి ఆలయానికి రూ.5116లు విరాళంను ఆలయ కమిటీ సభ్యులు వీర బసంతయ్య , జగదీష్ అయ్య, కృష్ణయ్య, దుబాయ్ రాములు, అందచేశారు. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ గురువారం పుట్టినరోజు జరుపు కుంటున్న కోట్ల అతిథి కి సరస్వతి దేవి ఆశీస్సులు ఎప్పుడు ఉండాలని విద్యార్థికి మంచి భవిష్యత్ లభించాలని మరికల్ యువక మండలి తరుపున మనస్పూర్తిగా కోరుకుంటూ కృతజ్ఞతలు తెలిపారు.



చిన్నారులకు ప్రాథమిక విద్య నేర్పేది అంగన్‌వాడీ కేంద్రాలు

- అంగన్వాడీ టీచర్ సావిత్రీబాయి



నవ తెలంగాణ - ఊట్కూర్

చిన్నారులకు ప్రాథమిక విద్య నేర్పేది అంగన్‌వాడీ కేంద్రాలేనని అంగన్వాడీ టీచర్ సావిత్రీబాయి అన్నారు. గురువారం మండలంలోని ఎ ర్గడ్ పల్లి గ్రామంలోని అంగన్ వాడీ సెంటర్‌లో అమ్మ మాట అంగన్ వాడీ బాట కార్యక్రమంలో భాగంగా అంగన్ వాడీ సెంటర్‌లో చిన్నారులతో అక్షరా భ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్ వాడీ టీచర్‌మాట్లాడుతూ గ్రామం లోని చిన్నారులకు తప్పకుండా అంగన్ వాడీ సెంటర్‌లో చేర్పించాలని సూచించారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అంగన్ వాడీ సెంటర్ లో ప్రైమరీ విద్యను అందించడం జరుగుతుందన్నారు. సులభతరమైన పద్ధతుల ద్వారా పిల్లలకు విద్య ప్రమాణాలు చెప్పడం జరుగుతుందని పేర్కొన్నారు. అక్షరాలు అంకెలు పాటలతో కూడిన విద్యను బోధించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల తల్లిదండ్రులు , ఆయా తదితరులు పాల్గొన్నారు.

రైతు రుణమాఫీ వందశాతం పూర్తి చేయాలి : కలెక్టర్



నవతెలంగాణ - నారాయణపేట

తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు రుణ మాఫీ ద్వారా జమయ్యే రుణం గైడ్ లైన్స్ ప్రకారం.. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా నేరుగా రైతులకు చేరేలా బ్యాంకర్లు, వ్యవసాయ విస్తరణ అధికారులు చర్యలు తీసుకోవాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా స్థాయి బ్యాంకర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్, ట్రైనీ కలెక్టర్ గరీమా నరులతో కలిసి రైతు రుణమాఫీ మార్గదర్శకాల అమలుపై కలెక్టర్ సిక్తా పట్నాయక్ దిశా నిర్దేశం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా తొలి విడతగా వేల కోట్ల రుణమాఫీ నిధులను రైతుల ఖాతాల్లో జమ చేస్తునట్లు కలెక్టర్ తెలిపారు. మొదటి విడతలో నారాయణపేట జిల్లాలోని 84,684 మంది రైతులకు గాను రూ.162 కోట్ల రూపాయలు రైతులకు రుణమాఫీ లబ్ది చేకూరుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న రుణమాఫీ రైతులకు ఎలాంటి ఇబ్బందులు పెట్టకుండ వారి రుణఖాతాలో జమ అయిన డబ్బులను నేరుగా రైతులకే అందేటట్లు చూడాలన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రతి రైతు వేదికలో రైతుల జాబితాను ప్రదర్శించాలన్నారు. రైతులకు సంబం ధించిన 1బి, ఆధార్ కార్డు, భూమికి సంబంధించిన్ పాస్ పుస్తకం తదితర డాకుమెంట్స్ తీసుకొని రెన్యూవల్ కోసం బ్యాంకుకు వెళ్లాల్సి ఉంటుందని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీలో కూడా రైతులకు సంబంధించి వివరాలతో కూడిన బ్యానర్లు ఏర్పాటు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారులను ఆదేశించారు. 30 రోజుల పాటు వ్యవసాయ విస్తరణ అధికారులు అందుబాటులో ఉండి రైతు రుణమాఫీ రైతులకు చేరేలా చూడాలన్నారు. లిస్టులో రైతుల పేర్లు లేని యెడల జిల్లా వ్యవసాయ అధికారిని సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు. 2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 9 వరకు రుణాలు తీసుకున్న రైతులకు ఆగస్టు నెలాఖరి వరకు రెండు లక్షల రుణమాఫీ వర్తిస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పలువురు బ్యాంకు మేనేజర్లు ప్రస్తావించిన సమస్యలకు కలెక్టర్ పరిష్కార మార్గాలను సూచించారు. బ్యాంకులకు వచ్చే రైతుల పట్ల బ్యాంకుల మేనేజర్లు, సిబ్బంది మర్యాదపూర్వకంగా మెలగాలని చెప్పారు. జిల్లాలో రైతు రుణమాఫీని వంద శాతం పూర్తిచేసి రాష్ట్రస్థాయిలో జిల్లాను మొదటి వరుసలో ఉంచాలని ఈ సందర్భంగా బ్యాంకర్లను కోరారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతు రుణమాఫీ అమలు ఒక పండగ వాతావరణంలో కొనసాగేలా చూడాలని, మరీ ముఖ్యంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోని జిల్లా అనేది బ్యాంకర్లు, వ్యవసాయ అధికారులు గుర్తుపెట్టుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎల్ డీఎం విజయ్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, ఎస్ బీ ఐ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తెలంగాణా గ్రామీణ బ్యాంకు, కోపరేటివ్ బ్యాంకు, ఇతర బ్యాంకుల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మాట ఇచ్చాం.. రుణమాఫీ చేశాం

- ఎమ్మెల్యే పర్ణికరెడ్డి, కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డి



మరికల్ : మరికల్ మండల కేంద్రంలో గురువారం శివ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెట్రోల్ పంపు, ఆంజనేయ టెంపుల్, నుంచి ఇందిరా గాంధీ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. జై కాంగ్రెస్, జై జై కాంగ్రెస్, అంటూ నినాదాలు చేస్తూ ఇందిరాగాంధీ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కుంభం శివకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి, సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పర్ణికరెడ్డి, కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్యే పర్ణికరెడ్డి, కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ మాట ఇచ్చినం రుణ మాఫీ చేసినాం.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను ప్రజలు బాగుంటారని రైతు రుణమాఫీ చేశామని అన్నారు. పేదలకు ఇచ్చిన హామీలను ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు ఇచ్చిన మాట కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకున్నదని అన్నారు. ఏకదాటి రుణమాఫీ కాంగ్రెస్ పార్టీ వల్లే సాధ్యమవుతుందని అన్నారు. రుణమాఫీ చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఏకదాటి రుణమాఫీ బీఆర్ఎస్, బీజేపీ, ప్రభుత్వం రుణమాఫీ చేయలేదని గుర్తు చేశారు. నేటినుంచి మొదటి విడత ,రైతు అకౌంట్ కు లక్ష రూపాయలు వడ్డీతో కలిపి లక్ష రూపాయల రుణ మాఫీ రైతు అకౌంట్లో జమవుతుందన్నారు. రెండవ విడత జూలై చివరి నాటికి వడ్డీతో రూ.1,50,000లు మిత్తితో రుణం తీసుకున్న రైతు అకౌంట్‌కు జమ అవుతుందన్నారు. మూడవ విడత ఆగస్టు 15 లోపు 2,00,000 లక్షల రుణ మాఫీ వడ్డీతో రుణం తీసుకున్న రైతు అకౌంట్ కు జమ అవుతుందన్నారు. ఈ కార్యక్రమానికి రైతులు, పట్టణ అధ్యక్షులు హరీష్, యూత్ అధ్యక్షులు కే అంజ నేయులు, శ్రీకాంత్ రెడ్డి, అంజల్ రెడ్డి, మండల అధ్యక్షులు బీ. వీరన్న, గొల్ల కృష్ణయ్య మహిళా సీనియర్ నాయకురాల వినీతమ్మ, రామకృష్ణారెడ్డి, ఎల్ రాములు, జె మల్లయ్య, సీమ గోపాల్, జనార్ధన్, పాపిరెడ్డి, శ్రీనివాస్, జి గోవర్ధన్, కే మహేష్, దండు ఎల్లప్ప, చిత్తనూరు ఆశప్ప, మండల నాయకులు, జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి, పెంట మీద రఘు, మరికల్ మండల వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రైతులు, భూ బాధితులు పాల్గొన్నారు.

ఊట్కూర్ :రైతన్నలకు ఇచ్చిన హామీ ప్రకారం ఏకకాలంలో రెండు లక్షల రూపాయలు రుణమాఫీ అమలు చేసిన శుభ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి మండలంలోని పులిమామిడి గ్రామంలో పాలభిషేకం చేశారు. ఈ కార్యక మంలో గ్రామ మాజీ సర్పంచ్ సూరయ్య గౌడ్ తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు బాల్ రాజ్ దేశం హనుమంతు సుంకరి శ్రీనివాసులు నరేష్ రాఘవేంద్ర గౌడ్, దుబాయ్ చెన్నయ్య పిల్లి మనీ రవికుమార్ గజలప్ప హనుమన్న నర్సింలు లింగప్ప మౌలాలీ, నయుం, వెంకటయ్య , నిస్సార్ , సత్యం సౌరప్ప, విజయ్ కుమార్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు, రైతులు , తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని వినతి



నవతెలంగాణ - నారాయణపేట

ఆశా వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్తంగా ఎంఎల్ఏ కార్యాలయాలలో వినతి పత్రాలు ఇవ్వాలని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే పీఏ సందీప్ కు వినతి పత్రం సమర్పించారు. అంతకుముందు జిల్లా కేంద్రంలోని స్వామి వివేకానంద మున్సిపల్ పార్క్ ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మిస్కిన్ బాలమణి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్ రామ్ మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికలకు ముందు 9 రోజుల పాటు ఆశా వర్కర్లు సమ్మె నిర్వహించారన్నారు. గత రాష్ట్ర ప్రభుత్వం కొన్ని హామీలు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఆశా కార్యకర్తలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, ఫిబ్రవరి 9న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ కు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు. ఆశా వర్కర్స్ గత 19 సంవత్సరాలుగా కనీస వేతనానికి నోచుకోకుండా అనేక పని భారంతో కాలం వెల్లదీస్తున్నారన్నారు. ఏ ప్రభుత్వం కూడా సరైన న్యాయం చేయలేకపోవడం వల్ల ఎమ్మెల్యేలను కలిసి తమ సమస్యలను విన్నవించుకుందామని ధర్నా నిర్వహించినట్లు తెలిపారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఆశా కార్యకర్తలకు ఇచ్చిన ఎన్నికల హామీలు నెరవేర్చి , కనీస వేతనం రూ. 18 వేలు నిర్ణయించి ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, పెన్షన్ రూ.10వేలు, రిటైర్మెంట్ బెనిఫిట్ సౌకర్యం రూ.5 లక్షలు, పెండింగ్లో రిజిస్టర్ బుక్కులు ,యూనిఫామ్స్, గతంలో పెరిగిన జీతాల ఏరియర్స్, లెప్రసీ, పోలియో టీకా, ఎలక్షన్ డ్యూటీ బిల్లులు, ఎగ్జామ్స్ సందర్భంగా పని చేసిన బిల్లులు, తదితర సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు విజయలక్ష్మి, రాధిక, శశికళ, అనురాధ, జొన్నల స్వాతి రాధిక నారాయణపేట, కోటకొండ, మరికల్, ధన్వాడ, దామరగిద్ద, పీహెచ్ సీల ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు మహిళా చట్టాలపై అవగాహన



నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్, సోషల్ మీడియా హరాస్మెంట్, పోక్సో యాక్ట్, సైబర్ క్రైమ్స్, గృహ హింస, షీ టీమ్స్, భరోసా సెంటర్, బాల్య వివాహాలు తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీమ్ పోలీసులు బాల రాజు, సమీనా మాట్లాడుతూ ముఖ్యంగా మహిళలపై, చిన్న పిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టాలనే ఉద్దేశంతో ఈ అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. యుక్తవయసులో ఉన్న తమ పిల్లల దైనందిన కార్యకలాపాలను తల్లిదండ్రులు ఎల్లప్పుడూ గమనిస్తూ ఉండాలని, బాల్య వివాహలను ప్రోత్సహించరాదని అలాంటివారు ఎవరైనా ఉంటే షీ టీమ్, సంబంధిత పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని, వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. విద్యార్థులు ముఖ్యంగా సామాజిక మాధ్యమాలైనా ఫేస్బుక్, వాట్సప్, ఇన్స్టాగ్రామ్ వంటి వాటి వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని, ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడకుండా విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరానికి గురైతే 1930 కి సమాచారం ఇవ్వాలని సూచించారు. నారాయణపేట జిల్లా పరిధిలో మహిళల, విద్యార్థుల రక్షణ, భద్రతకు షీ టీమ్స్ పనిచేస్తున్నాయని ఎలాంటి ఆపద సమయం లోనైనా షీ టీమ్ నంబర్ 8712670398 కి ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. మంచిగా చదువుకొని భవిష్యత్‌ను తీర్చిదిద్దుకునేలా జాగ్రత్తలు పాటించాలని కోరారు. పోలీసు శాఖ తరపునే కాకుండా ఇతర శాఖల ఆధ్వర్యంలో కూడా ఇకపై నిత్యం ఇలాంటి అవగాహనా సదస్సులు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని అన్నారు. ఆపదలో ఉన్నవారు టోల్ ఫ్రీ నంబర్స్ 1930, 108,100,112 లకు ఫోన్ చేసి పోలీసు, ఇతర శాఖల యంత్రాంగం సేవలు పొందాలని కోరారు. ప్రతి ఒక్కరూ కూడా మహిళలపై, చిన్న పిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను నిరోధించేందుకు బాధ్యతగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు , షీ టీమ్ పోలీసులు బాల రాజ్, సమీనా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ధూప,దీప, నైవేద్యం, ఆలయం పై విచారణ

- ఎమ్మెల్యే ఆదేశాల మేరకు కదిలిన దేవదాయశాఖ యంత్రాంగం



నవ తెలంగాణ - ఊట్కూర్

మండలం ఎర్గడ్ పల్లి గ్రామంలో వెలసిన సంజీవరాయుడు (ఆంజనేయస్వామి) ఆలయాన్ని గురువారం దేవదాయ ధర్మాదాయ శాఖ ధూప,దీప,నైవేద్య పథకం త్రిమెన్ కమిటీ అలాగే సెలక్షన్ కమిటీ సభ్యుడు ఆనంద్ శర్మ దేవదాయశాఖ అధికారులతో కలసి సందర్శించారు. డీ.డీ.ఎన్.ఎస్ పథకంలో గత ఏడాది ఈ ఆలయం ఎంపికైంది. ఈ ఆలయంలో అర్చకుడిగా తాము విధులు నిర్వహిస్తామని తమకు తెలియకుండా మరో వ్యక్తి తన పేరుట ఈ పథకం కింద లబ్ది పొందుతున్నారనే వివాదం తెరపైకి వచ్చింది. ఈ విషయం మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి దృష్టికి రావడంతో సమస్య పరిష్కారం , వాస్తవ పరిస్థితులు పై విచారణ చేయాల్సిందిగా దేవదాయ శాఖ జిల్లా సహాయ కమిషనర్‌కు లేఖ రాశారు. అలాగే ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ధూప,దీప,నైవేద్య పథకం త్రిమెన్ కమిటి సభ్యులు ఆనంద్ శర్మకు ఫోన్ చేసి ఎర్గ డ్ పల్లి గ్రామాన్ని విజిట్ చేయాల్సిందిగా సూచించారు. దీంతో గురువారం జిల్లా సహాయ కమిషనర్ శ్రీనివాస్ రాజు ఆదేశాల మేరకు సదరు గ్రామాన్ని సందర్శించి రెండు వర్గాలు, గ్రామస్తులతో మాట్లాడారు. ఆలయంలో ఏ ఆగమం ప్రకారం పూజలు జరుగు తున్నాయి. డీడీఎన్ఎస్ స్కీం ఎవరిపేరిట వచ్చింది.. గ్రామస్తుల అభ్యంతరాలు తదితర విషయాలపై విచారణ చేసి వివరాలు సేకరించారు. కాగా నెల క్రీతం ఇదే విషయంలో దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ (వాసు) కూడా విచారణ చేసి రిపోర్ట్ తీసుకున్నారు. అనంతరం దేవదాయ శాఖ గ్రేడ్-1 ఆఫీసర్ పురేందర్ కుమార్ అలాగే త్రీమెన్ కమిటీ , సెలక్షన్ కమిటీ సభ్యుడు ఆనంద్ శర్మలు ఎమ్మెల్యేని కలిశారు. ఇదిలా ఉండగా ఎంక్వయిరీ రిపోర్ట్ దేవదాయ శాఖ అధికారులకు అందజేస్తారని ,దాని పై దేవదాయ శాఖ కమిషనర్ తగిన న్యాయం చేస్తారని ఎమ్మెల్యే చెప్పినట్లు సమాచారం.

రాయల చంద్రశేఖర్ మరణం విప్లవోద్యమానికి తీరని లోటు

- రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు కిసాన్ సంయుక్త మోర్చా(ఎస్కేఎం) నాయకులు



నవతెలంగాణ - నారాయణపేట

సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ కేంద్ర కమిటీ సభ్యులు, రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు కిసాన్ సంయుక్త మోర్చా(ఎస్కేఎం) నాయకులు రాయల చంద్రశేఖర్ మరణం ప్రజా విప్లవ ఉద్యమాలకు తీరని లోటని, వారిని స్మరించుకుంటూ నారాయణపేట సీపీఐ (ఎంఎల్)మాస్ లైన్ పార్టీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో రాయల చంద్రశేఖర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డివిజన్ నాయకులు ప్రశాంత్, టీ.నరసింహ మాట్లాడుతూ రాయల చంద్రశేఖర్ ప్రజా పోరాటాల్లో, రైతాంగ పోరాటాల్లో 50 సంవత్సరాలు అలుపెరుగని పోరాటం కృషి చేశాడని రాత్రి ఊహించని విధంగా ట్రైన్ యాక్సిడెంట్ లో రాయల చంద్రశేఖర్ మరణించటం ప్రజా పోరటాలకు తీరని లోటు, చంద్రశేఖర్ ప్రజా పోరాటాలకు పెద్దపీట వేసి పోరాటాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, పాలకులను, ప్రభుత్వాలను, ప్రశ్నించి మచ్చలేని విప్లవ నాయకుడుగా ఎదిగిన చంద్రశేఖర్ మన మధ్య లేక పోవడం ఊహిం చలేని పరిణామం అని, రాయల చూపిన మార్గంలోనే నమ్మిన సిద్ధాంతం కోసం నిబద్ధతతో ఉన్నటువంటి ఆదర్శ కమ్యూనిస్టు చంద్రశేఖర్. అలాంటి వారిని కోల్పోవడం విప్లవ ఉద్యమానికి తీరని లోటు. ఖమ్మం జిల్లాలోనే కాకుండా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాలో తిరుగుతూ రైతాంగ పోరాటాలను బలపరిచాడు.నారాయణపేట జిల్లాలో జలసాధన ఉద్యమంలో కూడా ఈ ప్రాంతంలో పాదయాత్రలో పాల్గొని ముందుకు నడిచిన వ్యక్తి రాయల చంద్రశేఖర్. అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. ఇలాంటి తరుణంలో ఆయన మరణించడం తట్టుకోలేని బాధను కలిగిస్తుందన్నారు. రాయల చంద్రశేఖర్ అన్న మరణ వార్త అయినా తట్టుకోలేని బాధ కలిగిందని ప్రజల నేత ప్రజా పోరాటాల్లో అలుపెరుగని కృషిచేసి చరిత్రలో తనకంటూ చిర స్మరణీయ గుర్తింపు తెచ్చుకున్న ఇంత తొందరలోనే మన మధ్య లేడు అని విషయం తట్టుకో లేకపో తున్నామన్నారు. 50 సంవత్సరాలు ఉద్యమం కోసం నిలబడి మాలాంటి కెందరికో మార్గ దర్శనమైన అన్న మన మధ్యన లేడు అని విషయాన్ని నమ్మలేక పోతున్నాం, రాయల చంద్రశేఖర్ అన్న ఆశయాలను కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక మంలో డివిజన్ నాయకులు బాలకృష్ణ, రాములు, అంజి, చెన్నప్ప, కెంచనారాయణ టౌన్ కార్యదర్శి టౌన్ నాయకులుప్రసాద్, పివైఎల్ జిల్లా సహాయ కార్యదర్శి సలీం, జిల్లా నాయకులు బాలు, రాము పాల్గొన్నారు.

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అడ్మిషన్లు

నవతెలంగాణ - నారాయణపేట

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ లో ద్వితీయ , తృతీయ సంవత్సరం లో అడ్మిషన్ పొందేందుకు చివరి తేదీ ఆగస్టు 18 వరకు ఉందని స్టడీ సెంటర్ సమన్వయకర్త ఏ.భాస్కర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు గడువు దాక ఎదురుచూస్తూ ఉండకుండా వెంటనే ఫీజు చెల్లించాలని కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
జోగులాంబ-గద్వాల
శుక్రవారం | జులై 19, 2024 | www.navatelangana.com

అతిథి అధ్యాపక పోస్టులకు..
దరఖాస్తుల ఆహ్వానం

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

మల్దకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జంతుశాస్త్రం అతిథి అధ్యాపకులుగా పనిచేయడానికి ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్య నోడల్ ఆఫీసర్ ఎం. హృదయ రాజు గురువారం ఒక ప్రకటన లో తెలిపారు. దరఖాస్తు చేసే అభ్యర్థులు పోస్ట్ గ్రాడ్యుయేషన్ జంతు శాస్త్రంలో చేసి ఉంచి 50 శాతం పై మార్కులు పొంది ఉండాలని తెలిపారు. దరఖాస్తులను ఇంటర్మీడియట్ విద్యా నోడల్ ఆఫీసర్ కార్యాలయం గద్వాలలో తేదీ 22-7-2024 లోపు సోమవారం సాయంత్రం 5 గంటల లోపు సమర్పించాలని కోరారు.

అభ్యర్థులకు ఉచిత శిక్షణ ..

గద్వాల జిల్లాలో ప్రథమ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 18 నుంచి 30 సంవత్సరాల్లోపు గల అభ్యర్థులకు 30 రోజులు ఎలక్ట్రీషియన్‌లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఉపాధి కల్పన అధికారి డాక్టర్ ప్రియాంక గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ , ఎలక్ట్రీషియన్ (ఐటీఐ ఎలక్ట్రీషియన్/ఇతర) చదివిన వారు అర్హులు అని పేర్కొన్నారు. ఈ శిక్షణ పూర్తి చేసిన వారికి ఎన్.ఎస్.డీ .సీ సర్టిఫికెట్ అందించనున్నట్లు తెలిపారు. వివరాలకు సెల్. 6303430789, 7671844901లను సంప్రదించాలని కోరారు.

సైబర్ నేరాలపై అవగాహన
- సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఇన్‌స్పెక్టర్ రాజు



తెలంగాణ - జోగులాంబ గద్వాల

సైబర్ నేరాలపై సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఇన్‌స్పెక్టర్ రాజు సైబర్ నేరాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వారియర్స్‌కు అవగాహన కల్పించారు. గురువారం జిల్లా ఎస్పీ టీ. శ్రీనివాస రావు ఆదేశాల మేరకు .. జిల్లా లోని పోలీస్ స్టేషన్‌లు, సర్కిల్ కార్యాలయాల వారీగా ఉన్న సైబర్ వారియర్స్‌కు జిల్లా పోలీస్ కార్యాలయంలోని సమావేశపు హాల్‌లో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ఎప్పటికప్పుడు కొత్త కొత్త మార్గాలలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల సైబర్ వారియర్స్ అప్డేట్ అవుతూ, వీలైనంత తక్కువ కాలంలో సైబర్ నేరా లకు గురైన బాధితులకు ఫ్రీజ్ అయిన డబ్బులను అందించాలని సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఇన్స్పెక్టర్ రాజు సైబర్ వారియర్స్‌కు సూచించారు. కొత్త కొత్త మార్గాలలో జరుగుతున్న సైబర్ నేరాలపై , సైబర్ నేరాలకు బాధితులు గురైనప్పుడు ఇన్ టైం లో ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేసే విధానం, కేసు నమోదు అనంతరం కేసును ఇన్వెస్టిగేషన్ చేసే విధానం, బాధితులకు తిరిగి డబ్బుల రికవరీ చేయడంపై శిక్షణ ఇచ్చారు. సైబర్ నేరా లకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చినప్పుడు ఎన్‌సీఆర్‌పీ పోర్టల్ ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎఫ్ఐఆర్ నమోదు చేసే క్రమంలో పొందు పర్చాల్సిన అంశాల గురించి సైబర్ వారియర్స్ కు వివరించారు.సైబర్ నేరగాళ్ల అకౌంట్స్ ఫ్రీజ్ చేసి కోర్టు అనుమతుల ద్వారా ఫ్రీజ్ అయిన అమౌంట్‌ను బాధితులకు అందజేసే విధానంపై వివరించారు. కొత్త , కొత్త పోకడలతో సైబర్ నేరగాళ్లు నేరాలకు పాల్పడుతున్నారని , వాటి పై ప్రజలకు అవగహన కల్పించాలని అన్నారు. ఎవరైన సైబర్ నేరాలకు గురైతే 24 గంటలలో టోల్ ఫ్రీ నంబర్ 1930 కు సమచారం ఇవ్వడం పై ప్రజలను చైతన్యం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పోలీస్ స్టేషన్ లలో ఉన్న సైబర్ వారియర్స్, సర్కిల్ కార్యాలయాల సైబర్ వారియర్స్ పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల అందజేత



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల/ ధరూర్

గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేటీదొడ్డి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వారికి సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా గురువారం లబ్ధిదారులకు అందజేశారు. వీరేష్‌నాయక్‌కు రూ.60000లు. చాంద్ భాషాకు రూ. 45000లు, తిమ్మప్పకు రూ.37000లు, కృష్ణనాయక్ తండ్రిరాజు నాయక్‌కు రూ.19500లు, లక్ష్మి దేవమ్మ కు రూ.18000లు, వీరేన్నకు రూ.3500లు, లక్ష్మి దేవమ్మకు రూ. 13500లు, రమేష్‌కు రూ. 13000లు, రాఘవేంద్రకు రూ.9500లు,విశ్వనాథ్‌కు రూ.9000లు, నర్సమ్మకు రూ.80 00లు, రాజుకు రూ.7000ల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్ర మంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, మాజీ జెడ్పీటీసీ రాజశేఖర్, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చక్రధర్ రావు, హనుమంతు,ఉరుకుంద, వెంకన్నగౌడ్, ఆంజనేయులు, రాజేష్, పాండు ,కృష్ణ, తిమ్మప్ప , చంద్రశేఖర్,టీచర్ గోవిందు , శేఖర్ రెడ్డి, నర్సింహులు , పవన్ రెడ్డి, నాగన్న, సుదర్శన్,బషీర్, రామాంజనేయులు, మధు తదితరులు పాల్గొన్నారు.

మల్లమ్మ కుంటను సందర్శించిన..





ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సంపత్

నవతెలంగాణ - అయిజ

అలంపూర్ నియోజక వర్గం వడ్డేపల్లి మండలం తనగల గ్రామంలో మల్లమ్మ కుంట రిజర్వాయర్ ఏర్పాటు చేయాలనే సంకల్పంతో బుధవారం సంబధిత నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేయడంతో గురువారం హుటాహుటీన కదిలిన యంత్రాంగం తో కలిసి నేడు మల్లమ్మ కుంటనీ సందర్శించి అధికారులతో చర్చించి రిజర్వాయర్ ఏర్పాటు తో ప్రాంత ప్రజలకు కలిగే ప్రయోజనాలు , విధి విధానాల పై సుదీర్ఘ ప్రణాళిక ప్రకారం రైతులు , అధికారుల సూచనలు సేకరించి , ఈ రిజర్వాయర్ ఏర్పాటు కారణంగా భూమిని కోల్పోయే బాధితులకు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి న్యాయం జరిగేలా చూస్తామని అన్నారు. సంబంధిత శాఖ అధికారులు వెంటనే మల్లమ్మ కుంట రిజర్వాయర్ ఏర్పాటు పనులను త్వరితగతిన పూర్తి చేయాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే డా. ఎస్ ఏ సంపత్ కుమార్‌తో పాటు సంబధిత నీటి పారుదల ,రెవెన్యూ, తదితర శాఖల అధికారులు,రైతులు , కాంగ్రెస్ నాయకులు ,కిసాన్ సెల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రైతులతో ముఖాముఖి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

రైతు రుణమాఫీ 2024 నిధుల విడుదల కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో భేటీ అయ్యారు. అనంతరం ముఖ్యమంత్రి చిత్ర పటానికి శాసన సభ్యులు పాలాభిషేకం చేశారు. పండగ వాతావరణంలో ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, కలెక్టర్ బీ.ఎం. సంతోష్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ నాయక్, ఎల్ డీ ఎం అయ్యపు రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ అమలుకు ఏర్పాట్లు చేయాలి : కలెక్టర్

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడ్తున్న రైతు రుణమాఫీని జిల్లాలో పకడ్బందీగా నిర్వహించెందేంకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ సూచించారు. గురువారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ శాఖ, సహకార శాఖ, లీడ్ బ్యాంక్ మేనేజర్‌లతో కలిసి రైతు రుణమాఫీ (పథకం)పై తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 24 వేల 398 మంది రైతులు, 23 వేల 548 రైతు కుటుంబాలకు రూ. 144 కోట్ల రుణమాఫీ వర్తిస్తుందని అన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు.. ఈ పథకం స్వల్పకాలిక పంట రుణాలకు తేదీ12 డిసెంబర్,2018 లేదా ఆ తరువాత మంజూరైన లేక రెన్యువల్ అయిన రుణాలకు 09-డిసెంబర్, 2023 తేదీ నాటికి బకాయి ఉన్న పంట రుణాలకు ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. రేషన్ కార్డు లేని వారికి కూడా ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. మొదటి విడతగా ఒక లక్ష వరకు, రెండవ విడతలో మరో లక్ష వరకు దశల వారీగా రుణమాఫీ కార్యక్రమం అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ పథకంలో ప్రయోజనం పొందే లబ్ధిదారుల జాబితాను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని బ్యాంకులు, సహకార శాఖ ద్వారా రైతులకు నేరుగా వారి వారి ఖాతాలలో రుణమాఫీ సొమ్ము జమవుతుందని అన్నారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిలలో వ్యవసాయ శాఖ బ్యాంకులతో కలిపి కమిటీలను ఏర్పాటు చేస్తామని అన్నారు. ఇట్టి కమిటీల ద్వారా వివిధ కారణాల వల్ల తలెత్తే సమస్యలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరిష్కరించడం జరుగుతుందన్నారు. రైతు రుణమాఫీ కోసం వచ్చే రైతులకు పూర్తిగా సహకరిస్తూ వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా బ్యాంకర్లు, వ్యవసాయ, సహకార శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి సహకరించాలన్నారు. సాయంత్రం 4:00 గంటలకు అన్ని మండల కేంద్రాలలో రైతు వేదికల వద్ద రుణమాఫీ పై ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లాలోని 24,398 లబ్ధిదారుల ఖాతాలకు నేరుగా లక్ష రూపాయల వరకు రుణమాఫీ డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ నాయక్, డీసీఓ ప్రసాద్ రావు, ఎల్డీఎం అయ్యపు రెడ్డి, బ్యాంకర్లు, వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ - ధరూర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి మాజీ జెడ్పీ చైర్‌పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జీ సరిత తిరుపతయ్య ఆదేశాల మేరకు.. ధరూర్ మండల కేంద్రంలోని వైఎస్ఆర్ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు, రైతులతో కలిసి సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి స్వీట్లు పంచుకొని సంబురాలు జరుపుకున్నారు. అనంతరం కాంగ్రెస్ నాయ కులు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం 10ఏళ్ల పాలనలో రైతులకు ఇచ్చిన హామీ లను నెరవేర్చలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిన వెంటనే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పిన విధంగానే మొదటి విడతగా లక్ష లోపు రుణమాఫీ కి శ్రీకారం చుట్టారని అన్నారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ నాయకులు మాజీ సింగిల్ విండో చైర్మన్ సీసాలు వెంకట్‌రెడ్డి, జాంపల్లి పద్మ వెంకటేశ్వర రెడ్డి, డీ.ఆర్. శ్రీధర్, ధరూర్ కుర్వ శ్రీను, సత్యానారాయణ, జంగిలప్ప, కపట్రల వెంకట్రాములు, రాజారెడ్డి, పర్చర్ల ఆంజనే యులు, తోటరాముడు, ఓబులోనిపల్లి పరుశ రాముడు, సవారన్న, ధర్మారావు, నర్సిరెడ్డి, కర్రెప్ప, రైతులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.





చేసుకోవాలని సూచించారు. ఎస్ఐ నాగరాజు మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు రైతులకు ఫోన్ చేసి బ్యాంకు ఇతర వ్యక్తిగత వివరాలను అడిగే అవకాశం ఉందని, గుర్తుతెలియని వ్యక్తులకు వ్యక్తిగత వివరాలను వెల్లడించరాదని సూచించారు. ఏవైన సమస్యలు ఉంటే నేరుగా సంబంధిత అధికారులను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - ఇటిక్యాల

ఏకకాలంలో రెండు లక్షల రైతు రుణమాఫీ చేయడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు , రైతులు సంతోషం వ్యక్తం చేశారు. రెండు లక్షల రైతు రుణమాఫీ చేస్తామని ఎన్నికల మేనిఫెస్టో లో పెట్టిన విధానంలో భాగంగా గురువారం రైతుల ఖాతాలో కి

కేటీదొడ్డ మండలకేంద్రంలో..

గద్వాల నియోజక వర్గం కేటీదొడ్డి మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆనంద్ గౌడ్ మాట్లా డుతూ రైతు రాజు రైతన్నలు బాగుంటేనే మనందరం బాగుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేషాద్రి, సిద్ధన్ గౌడ, కె.జనార్ధన్ రాఘవేంద్ర, బ్యాంక్ మల్లేష్, రాజు, హనుమంతు, కల్లు తిమ్మప్ప, శక్రు నాయక్, నరేష్, నరసింహులు ప్రజా ప్రతినిధులు, మాజీ సర్పంచ్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు , యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ - గట్టు

గట్టు మండలకేంద్రంతో పాటు మండలంలోని మాచర్ల, బలిగేరా తదితర గ్రామాలలోని రైతులు సీఎంరేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.డీసీసీ ఉపాధ్యక్షులు వరలక్ష్మి వెంకట స్వామిగౌడ్ ఆధ్వర్యంలోమాచర్ల గ్రామం లోని కాంగ్రెస్ సీనియరు యూత్ కాంగ్రెస్ నాయకులు, రైతులు కాంగ్రెస్ నాయకులు పాలభిషేకం చేశారు.కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ రెండులక్షల రుణ మాఫీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో హనుమంతు, వీరేష్, రాముడు, ఆదినారాయణ పాల్గొన్నారు.

నవతెలంగాణ - అయిజ

రాష్ట్రం లోని రైతుల అందరికీ ఏక కాలంలో రుణ మాఫీ చేసే కార్యక్రమాన్ని అలంపూర్ నియోజక వర్గం లోనీ కొంకల గ్రామంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రైతులతో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ లో ఈ ప్రాంత రైతులతో కలిసి ఏఐసీసీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే డా సంపత్ కుమార్ పాల్గొన్నారు. రైతు రుణాలను మాఫీ చేసి యిచ్చిన మాట నిలబెట్టుకున్న రేవంత్ రెడ్డి కి కాంగ్రెస్ ప్రభుత్వానికి అక్కడి రైతులు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.



నవ తెలంగాణ- అలంపూర్

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన లక్ష లోపు రుణాలను మాఫీ చేసేందుకాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిధులను విడుదల చేశారు. అలంపూర్ మండలంలోని పలు గ్రామాల్లో రైతులకు, కాంగ్రెస్ నాయకులు సంబురాలను నిర్వహించారు. బుక్కాపురం గ్రామంలోని రైతు వేదిక నందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌ను రైతులకు చూయించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారిని అనిత మాట్లాడుతూ మండలంలో మొత్తం మొదటి విడత కింద 1708 మంది రైతులు లబ్దిదారులుగా ఎంపికయ్యారని తెలిపారు. ఈ పథకాన్ని రైతులు సద్వినియోగం ఒక లక్ష రూపాయలు జమ చేయడంతో ఎరవల్లి మండల కేంద్రంలోని చౌరస్తాలో అల్లంపూర్ మాజీ శాసనసభ్యులు ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్ఎస్ సంపత్ కుమార్ ఆదేశాల మేరకు.. కాంగ్రెస్ పార్టీ నాయకులు నియోజకవర్గ యూత్ అధ్యక్షులు ప్రస్తుత మాజీ సర్పంచ్ జోగుల రవి, లక్ష్మీనారాయణ రెడ్డి, మద్దిలేటి యాదవ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ రైతుల పార్టీ చేసేది చెబుతుంది, చేసి చూపిస్తుందని అన్నారు. గత ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు రైతుల రుణమాఫీ పై తొలి సంతకం చేసి చూపించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడ్డా బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ సకాలంలో చేయలేకపోయిందని, కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు లక్షల రైతు రుణ మాఫీ చేస్తుందని, రైతన్నలకు ఇచ్చిన హామీ నిలబెట్టుకున్న ప్రజా ప్రభుత్వంని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల సర్పంచ్ పద్మా వెంకటన్న, కొండపేట నరసింహులు, ఉమాపతి నాయుడు, లింగారాజు, అంజి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.







ఎమ్మెల్యేకు వినతి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం జోగులాంబ గద్వాల జిల్లాలోని ఎమ్మెల్యేకి వినతిపత్రం అందజేశారు. ఈ సమావేశం ఉద్దేశించి జిల్లా కార్యదర్శి వీ.వీ నరసింహ మాట్లాడుతూ ఆశా వర్కర్ల 15 రోజుల సమ్మె సందర్భంగా ప్రభుత్వ స్పందించి ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కారం చేస్తామని రాతపూర్వకంగా ఒప్పందం చేసుకోవడం జరిగిందని అలాగే కాంగ్రెస్ పార్టీ కూడా ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కారం చేస్తామని మేనిఫెస్టో పొందుపరిచిందని ఇచ్చిన హామీ ప్రకారం కనీస వేతనం రూ. 18 వేలు, అలాగే ఆశాలకు నిర్వహించే ఎగ్జామ్ రద్దు చేయాలని, ప్రతినెల 2వ తేదీన జీతాలు ఇవ్వాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్, పీఎఫ్ సౌకర్యాలు కల్పించి ప్రమాద ఆరోగ్య భీమా సౌకర్యాలు కల్పించాలని , పెండింగ్లో ఉన్న ఆరు నెలల ఏరియర్స్ ఇవ్వాలని, ఆశాల రెస్టు రూములు ఏర్పాటు చేయాలని, యూనిఫామ్ మెడికల్ కిట్టు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పద్మ సునీత నాగ ప్రమీల కురువపల్లి పద్మ కాంతమ్మ నరసమ్మ మాధవి సునీత శ్రీదేవి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

హరీష్ రావు , కేటీఆర్‌లను కలిసిన..
బీఆర్ఎస్ జిల్లా నాయకులు



నవ తెలంగాణ - గట్టు

హైదరాబాద్‌లో మాజీ మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ లను జోగులాంబ గద్వాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులతో బీఆర్ఎస్ జిల్లా నాయకులు బాసు హనుమంతునాయుడు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. మాజీ మంత్రివర్యులతో కలిసి గద్వాల్ నియో జకవర్గ తాజా రాజకీయా పరిమాణాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో అంగడి బస్వరాజు, మోనేష్, తిరుమల్, కంగారు తిమప్ప, రాయపురం వీరేష్, నల్లరెడ్డి, మద్దిలేటి, తిపయ్య, రాజు, కరెప్ప, గట్టు వెంకటేష్, బీ.గోపాల్, మల్లికార్జున్, నాగరాజు, వీరేష్, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

21న కృతజ్ఞత సభ

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఈ నెల 21 న ఆదివారం ఉదయం 10:00 గం.లకు వేదిక అన్నపూర్ణ గార్డెన్, మహబూబ్ నగర్‌లో ప్రభుత్వానికి కృతజ్ఞత సభ నిర్వహిస్తున్నట్లు ఉపాధ్యాయులు తెలి పారు. పీఆర్‌టీయూ తెంగాణ వ్యవస్థాపక అధ్యక్షుడు గాల్రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి జోగులాంబ గద్వాల జిల్లాలోని ఉపాధ్యాయులు ,కేజీబీవీ ఉపాధ్యాయులు, ఎస్ఎస్ఏ ఉద్యోగులు, గురుకుల పాఠశాలఉపాధ్యాయులు, లెక్చరర్లు, అందరు పెద్ద ఎత్తున హజరు కావాలని కోరారు. గత పది సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న పదోన్నతులు, 6 సం?ల తర్వాత బదిలీలను కోర్టు అడ్డంకులు తొలగించి దిగ్విజయంగా పూర్తి చేసి ఎన్నో సంవత్సరాలుగా పండితులు, పీఈటీలు ఎదురు చూసిన ఉన్నతీ కరణ పూర్తి చేసి పదోన్నతులు ఇచ్చి న సందర్భంగా, అమ్మ ఆదర్శ పాఠ శాల పథకం ద్వారా పాఠశాలలకు మౌలిక సదుపాయల కల్పన, ఉచిత విద్యుత్ సరఫరా వంటి వాటి ద్వారా విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి, నిద్రహా రాలు మాని అహోరాత్రులు కృషి చేసిన అధికారులూ ధన్యవా దాలు తెలుపుతూ ఉపా ధ్యాయ ఉద్యమనేత హర్షవర్ధన్‌రెడ్డి నేతృత్వంలో ప్రభు త్వానికి కృతజ్ఞత సభ నిర్వహి స్తున్నట్లు తెలి పారు. ఉపాధ్యా యులు, ఉద్యోగులు అధికసంఖ్యలో పాల్గొనాలని కోరారు.